TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 22 శుక్రవారం, జనవరి 23, 2026 , పేజీలు - 12 వెల : 2/-

**నిత్యసత్యం**

అసూయతో బతికేవారికి
సరైన నిద్ర ఉండదు.
అహంకారంతో బతికేవారికి
సరైన మిత్రులుండరు.
అనుమానంతో బతికేవారికి
సరైన జీవితమే ఉండదు.

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

- అక్కడ ఏం జరుగుతుందో మాకనవసరం
- ట్రంప్ వ్యాఖ్యలకు రష్యా అధినూత కౌంటర్

**మాస్కో,జనవరి 22 :** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ భద్రతకు చైనా, రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చేసిన ఆరోపణలను మాస్కో తిప్పికొట్టింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు రష్యా మిగతా2లో...

## ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమితో సిఎం రేవంత్ భేటీ

తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను వివరించిన సిఎం

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ రోడ్‌మ్యాప్‌పై వివరణ

హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహణకు విజ్ఞప్తి



**హైదరాబాద్,జనవరి 22 :** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంఎండీ జెరెమి జ్గన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని కోరారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఎకనామిక్ ఫోరం బృందం ఆయనకు తెలిపింది. సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తో నూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిజ్గంన్స్, అ4ఎఫ్ఐ నెట్‌వర్క్ మిగతా2లో...



## తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృతభారత్

నేడు కేరళలో జెండా ఊపనున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి 22 :** తెలుగు రాష్ట్ర రైల్వే ప్రయాణికులకు శుభవార్త. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తెలుగు ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతోంది. రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా ఈ అమృత్ భారత్ రైలు నడవబోతోంది. 23న శుక్రవారం కేరళ మిగతా2లో...

## గవర్నర్ గెహ్లాట్ ఓ కీలుబొమ్మ: కర్నాటక సీఎం సిద్ధరామయ్య



**బెంగుళూరు:జనవరి 22 :** కర్నాటక అసెంబ్లీలో ఇవాళ గందరగోళం నెలకొన్నది. గవర్నర్ థావర్‌చాంద్ గెహ్లాట్ కేవలం రెండు లైన్ల ప్రసంగాన్ని మాత్రమే చదివి వినిపించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనపై విమర్శలు చేసింది. కేవలం మిగతా2లో...

## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

● బిల్లులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది ● డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క హామీ

**కొమురం భీం,జనవరి 22 :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ది దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంధ్భంగా భట్టి మాట్లాడుతూ.. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు.

మిగతా2లో...





## నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- లారీని ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు
- బస్సు, లారీ డ్రైవర్ సహా క్లీనర్ మృతి

**నంద్యాల, 22 :** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నెల్లూరు నుంచి హైద్రాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు టైర్ పంక్చర్ అయి అదుపుతప్పి రోడ్డు డివైడర్ దాటి అవతలివైపు వస్తున్న మిగతా2లో...

## వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా ఆందోళన

పార్లమెంట్ వేదికగా పోరాడుతాం: రాహుల్



**న్యూఢిల్లీ,వజనవరి 22 :** ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ బిల్లు 'వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా పేద ప్రజలంతా ఏకం కావాలని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు.

మిగతా2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

● బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు సిట్ నోటీసులు ● నేడు 11 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశం



**హైదరాబాద్,జనవరి 22 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్‌పీసీ 160 కింద నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను సిట్ అధికారులు అందజేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారు లు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. మిగతా2లో...

## సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

● ఆస్ట్రేలియా తరహాలో కట్టడికి యత్నం ● సిఎం రేవంత్‌తో ప్రత్యేకంగా నారా లోకేశ్ భేటీ




**దావోస్,జనవరి 22 :** ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడం పై అక్కడి ప్రభుత్వం డిసెంబరు నుంచి నిషేధం విధించిందని, ఇలాంటి సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆంధప్రదేశ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందం దావోస్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. దావోస్‌లో బ్లూమ్‌బర్గ్‌తో లోకేశ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్న యువకులు అలాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉండకూడదు. ఎందుకంటే వారు బహిర్గతం చేసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరు. అందువల్ల, బలమైన, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం' అని లోకేశ్ వెల్లడించారు. దావోస్ పర్యటన లోనే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నారా లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రెండు రాష్ట్రాల్లోని విద్యా

మిగతా2లో...

## ధాన్యం దిగుబడితో పాటు.. కొనుగోలులోనూ రికార్డు

● 25 సంవత్సరాలలో ఇదే అత్యధిక రికార్డ్

● తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం ● ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంతో 14.20 లక్షల మంది రైతులకు లబ్ది ● బోనస్‌తో కలిపి చెల్లించిన మద్దతు ధర మొత్తం 18,532.98 కోట్ల చెల్లింపు ● వరి కొనుగోలులో అగ్రస్థానంలో నిజమాబాద్,నల్లగొండ జిల్లాలు ● పౌర సరఫరాల ,నీటిపారుదల, వ్యవసాయ శాఖల విజయమన్న -మంత్రి ఉత్తమ్




2లో

## ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమీతో సిఎ రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలతో పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు నిర్వహించే ప్రతిపాదనలను చర్చించారు. ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఫాలో-అప్ సమావేశం నిర్వహించాలని ప్రతిపాదించారు. జనవరిలో జరిగే దావోస్ లో జరిగే సదస్సులోని చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ఫాలో అప్ సమావేశం ఉపయోగ పడుతుందన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం భాగస్వామ్యంతో ఫాలో అప్ సదస్సు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న అవకాశాలు, పారిశ్రామిక రంగంలో ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు, ప్రభుత్వ విధానాలను ప్రపంచానికి చూపించాలనే ఆలోచనను పంచుకున్నారు. అందుకే హైదరాబాద్‌లో ఫాలో అప్ ఫోరమ్ నిర్వహించాలలని కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం సానుకూలంగా స్పందించింది. వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వచ్చినప్పటికీ.. సమీప భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీజర్గన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది 'సమ్మర్ దావోస్' జరుగుతోందని,సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్, లక్ష్యాలను సీఎం వివరించారు. తెలంగాణ విజన్‌లోని విభిన్న కోణాలు వివిధ కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమీజర్గ్గ÷న్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లో తాము భాగస్వామ్యం పంచుకుంటామన్నారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్లో ప్రతిభావంతమైన మానవ వనరులున్నాయని అభిప్రాయపడ్డారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్కిల్ డెవెలప్మెంట్, స్పోర్ట్స్కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బయోఏషియా 2024లో ప్రారంభించిన తెలంగాణ సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ పురోగతిపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాలకు సంబంధించి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ భారత్లో ప్రారంభించిన తొలి థీమాటిక్ సెంటర్ అదేనని గుర్తు చేశారు.

## ధాన్యం దిగుబడితో పాటు..కొనుగోలులోనూ రికార్డు

**హైదరాబాద్,జనవరి 22 :** తెలంగాణా ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చెందిన ధాన్యం దేశచరిత్రలోనే ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక రికార్డ్ అని ఆయన చెప్పారు. 2025-26 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకై పౌర సరఫరా శాఖ రూపొందించిన ప్రణాలికలపై గురువారం రోజున బేగంపేట ఐ.ఏ.ఎస్.ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవదిలో అనుసరించిన విధానాల ఫలితమే ధాన్యం దిగుబడి, కొనుగోలులోనూ సంచలనాత్మక రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు. పౌరసరఫరాల శాఖా,నీటిపారుదల, వ్యవసాయ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం సాధించామని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణా రాష్ట్రానికి దక్కిందన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేవని ఆయన తెలిపారు. 2020-21 లో నమోదు అయిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రికార్డ్ ను అధిగమించి తాజాగా జరిగిన ఖరీఫ్ సీజన్ లో71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధర తో పాటు సన్నాలకు మొట్టమొదటి సారిగా తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న బోనస్ తో కలిపి మొత్తం 18,532.98 కోట్ల రూపాయలను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించామన్నారు. ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా రూపొందించిన మేరకు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు కొనుగోలు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు పక్రియ ముగిసిందని ఆయన వివరించారు. అందుకు పౌర సరఫరాల శాఖ సిబ్బంది పని తీరును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అధిక దిగుబడులతో పాటు రికార్డ్ స్థాయిలో కొనుగోలు చెసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి భారత ఆహార సంస్థతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థ కు సరఫరా చేయడంతో పాటు తెలంగాణా బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న డిమాండ్‌ను పట్టి విదేశాలకు ఎగుమతి చేసేం దుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉన్న ధాన్యాన్ని పండించేందుకు గాను రైతులను ప్రోత్సహి ంచేందుకు ప్రోత్సాహకాల ఆవశ్యకతను ఆయన వివరించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాడుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు. కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు.. పనులు త్వరలో ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం ఇస్తున్నాం.. 96 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాం. విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట, ప్రజా బాట పట్టారు. మీ సమస్యలు పరిష్కారం చేస్తారు. వారిని కలవండని గ్రామస్తులకు సూచించారు. 108 తరహాలో విద్యుత్ సమస్యల పైన 1912 ను సంప్రదించండి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తారని అన్నారు. మీ ప్రాంత సమస్య లను పరిష్కారం కోసం ఓ అంబులెన్స్ వస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

## గ్రూప్-1పై తీర్పు వాయిదా

**హైదరాబాద్,జనవరి 22 :** గ్రూప్-1 పై గురువారం తెలంగా హైకోర్టు తీర్పు వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది. తీర్పు ఇంకా రెడీ కాలేదని హైకోర్టు డివిజన్ బెంచ్ వెల్లడించింది. గ్రూప్-1 పై వెలువరించాల్సిన తీర్పును వచ్చేనెల 5కు వాయిదా వేసింది. హైకోర్టు తీర్పుతో 563 మంది గ్రూప్-1 అధికారుల భవితవ్యం తేలనున్నది. టీజీపీఎస్సీ 2024 లో గ్రూప్ 1 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలో అవకతవకలు జరిగాయని హైకోర్టును ఆశ్రయించారు సెలెక్ట్ కాని అభ్యర్థులు. విచారణ అనంతరం సెలెక్షన్ లిస్టును రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది హైకోర్టు డివిజన్ బెంచ్. గత నెల 30 న పూర్తి వాదనలు విన్న హైకోర్టు డివిజన్ బెంచ్.. ఇవాళ నిర్ణయం వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది.

## సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం

### నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ
### ఇద్దరు సభ్యులతో కూడిన బృందం ఏర్పాటు
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశం

**న్యూఢిల్లీ,జనవరి 22 :** తెలంగాణ లో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి కేంద్రం మూడు రోజుల సమయం ఇచ్చింది . మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్-సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకు ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు (గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు. ఇదిలావుంటే భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ. 47వేల కోట్లు చెల్లించాలి. నిబంధనలకు విరుద్ధంగా సీఎండీని మరో 4 ఏళ్లు అదనంగా కొనసాగించారు. ప్రస్తుతం సింగరేణిలో ఇన్‌ఛార్జి సీఎండీతో కాలం గడుపుతున్నారని కేంద్ర మంత్రి విమర్శించారు.



## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు జాతీయ భద్రతా మండలి సమావేశంలో పుతిన్ స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'గ్రీన్‌లాండ్‌లో ఏం జరుగుతుందో మాకు అనవసరం. మొదటి నుంచి గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ ఒక చిన్న ప్రాంతంగానే చూసింది. ప్రస్తుతానికి ఈ అంశంపై ఎవరికీ పట్టింపు, ఆసక్తి లేదని నా ఉద్దేశం' పుతిన్ చెప్పారు. ఎవరెన్ని రకాలుగా బెదిరించినా.. ఈ విషయంలో రష్యా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్‌లాండ్ వ్యవహారం అమెరికా, డెన్మార్క్‌లు కలిసి పరిష్కరించుకుంటాయని పుతిన్ చెప్పారు. 1917లో డెన్మార్క్.. వర్జిన్ దీవులను అమెరికాకు విక్రయించింది. 1867లో రష్యా.. అలస్కాను యూఎస్‌కు 7.2 మిలియన్ డాలర్లరకు అమ్మిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు పుతిన్. గాజాలో యుద్ధాన్ని అంతం చేయడానికి ట్రంప్ ప్రతిపాదించిన 'బోర్డ్ ఆఫ్ పీస్'పై కూడా పుతిన్ స్పందించారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రిత్వ శాఖకు అందిన పత్రాలను పరిశీలించాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ శాంతి భద్రత కోసం చేసే ప్రయత్నాలకు రష్యా ఎప్పుడూ మద్దతిస్తుందన్నారు. గాజా శాంతి ప్రణాళికకు 1 బిలియన్ డాలర్ల సొమ్ము విరాళంగా ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా పుతిన్ ప్రకటించారు.

## తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృతభారత్

(మొదటి పేజీ తరువాయి)

రాజధాని తిరువనంతపురం నుంచి ఈ రైలును ప్రధానమంత్రి మోదీ ప్రారంభించను న్నారు. తిరువనంతపురం- చర్లపల్లి మధ్య ఈ అమృత భారత్ రైలు నడవనుంది. అప్పటికే చర్లపల్లి-ముజఫర్ పూర్ (బీహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. తిరువనం తపురం-చర్లపల్లి మధ్య నడిచే ఈ రైలు తెలంగాణకు కేటాయించిన రెండో అమృత్ భారత్ రైలు. ఈ రైలు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి ఉదయం 7.15కు బయలుదేరి.. మరుసటి రోజు (బుధవారం) మధ్యాహ్నం 2.45కు తిరువనంతపురం చేరుకుంటుంది. అక్కడి నుంచి తిరిగి బుధవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి, తర్వాతి రోజు రాత్రి 11.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. రైలు తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ స్టేషన్లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆధునిక పద్ధతుల్లో, స్వదేశీ సాంకేతికతతో డిజైన్ చేశారు. వివిధ సౌకర్యాలను అందించే ఈ రైళ్లు అందుబాటు ధరల్లోనే ప్రయాణికులకు సేవలు అందించబోతున్నాయి.

## గవర్నర్ గెహ్లాట్ ఓ కీలుబొమ్మ: కర్నాటక సీఎం సిద్ధరామయ్య

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభ పంక్తులు మాత్రమే చదవి గెహ్లాట్ తన ప్రసంగాన్ని ముగించేశారు. ఆర్థికంగా, సామాజిక అభివృద్ధి పరిచేందుకు తన రాష్ట్రం కట్టుబడి ఉందని, జై హింద్.. జై కర్నాటక అని ఆయన హిందీలో ప్రసంగాన్ని చదివి వినిపించారు. గవర్నర్ థావర్‌చాంద్ తన ప్రసంగాన్ని అర్ధాంతరంగా ముగించడంతో కాంగ్రెస్ సభ్యులు విస్మయం వ్యక్తం చేశారు.షేమ్ షేమ్ అని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు. రాజ్యాంగాన్ని గవర్నర్ గెహ్లాట్ ఉల్లంఘించారని సీఎం సిద్ధరామయ్య అన్నారు. ప్రభుత్వం రాసిచ్చిన పూర్తి ప్రసంగాన్ని ఆయన చదవలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి కీలుబొమ్మగా గవర్నర్ గెహ్లాట్ మారినట్లు పేర్కొన్నారు. గవర్నర్ ప్రవర్తన పట్ల సుప్రీంకోర్టును ఆశ్రయించే ఆలోచనలో ఉన్నట్లు సీఎం సిద్ధరామయ్య తెలిపారు. కర్నాటక సర్కారు రూపొందించిన ప్రసంగంలోని 11 పేరాలపై గవర్నర్ థావర్‌చాంద్ అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

## నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

లారీని ఢీకొట్టింది. సిరువెళ్ల మెట్ట పై ట్రావెల్స్ బస్సు, లారీ దగ్ధం అయ్యాయి. బస్సు, లారీ మంటల్లో చిక్కుకుని పూర్తిగా కాలిపోయాయి. బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్ మంటల్లో మృతి చెందగా బస్సు ఢీకొని లారీ క్లీనర్ మృతి చెందాడు. పలువురికి గాయాలు అయ్యాయి. మంటలు చెలరేగిన వెంటనే అటుగా వెళ్తున్న వాహనదారులు అద్దాలు పగలగొట్టడంతో బయటికి వచ్చారు బస్సులోని ప్రయాణీకులు. పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను ఆర్పివేశారు. సిరువెళ్ల బస్, లారీ దగ్ధం ఘటనలో శ్రీవాణి ఆటో మొబైల్స్ కంటైనర్ లారీలో బైక్ లు రవాణా చేస్తూ దగ్ధం అయ్యింది. ప్రమాద సమయంలో బస్సులో 36 మంది ప్రయాణీకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మొత్తం ప్రయాణీకులు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. బస్సు డ్రైవర్ ఓబులేసు అలియాస్ భాస్కర్, (50) సజీవ దహనం అయ్యారు. కడప నివాసిగా గుర్తించారు. మృతిచెందిన లారీ డ్రైవర్, క్లీనర్ లను ఇంకా గుర్తించలేదు. నంద్యాల జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న ఆరుగురు సిరువెళ్ల బస్సు దగ్ధం బాధితులు.. ఇద్దరికి తీవ్రగాయాలు, నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. నంద్యాల ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన ఎస్పీ సునీల్ షెరాన్.. బాధితుల నుంచి ప్రమాదంపై వివరాలు తెలుసుకున్నారు. బస్సు దగ్ధం ఘటనలో గాయపడిన వారు హైద్రాబాద్ వాసులున్నారు.. చికిత్స పొందుతున్న శ్రీనివాసరెడ్డి, హరీష్, సునీత, గాయపడిన మరో ముగ్గురిని పోలీసులు హైద్రాబాద్ కు పంపించారు. సిరువెళ్ల బస్సు దగ్ధమైన ఘటన లో ప్రయాణీకుల ప్రాణాలు కాపాడటంలో కీలకంగా వ్యవహరించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు క్లీనర్. క్లీనర్ అప్రమత్తం కాకుంటే ప్రయాణీకుల ప్రాణాలు గాల్లో కలిసేవని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు క్లీనర్ కు ప్రయాణీకులు కృతజ్ఞతలు తెలిపారు. క్లీనర్ ను అభినందించిన పోలీసులు. ప్రయాణీకులను కాపాడిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు క్లీనర్ సురేంద్ర సకాలంలో స్పందించడంతో ముప్పు తప్పింది.

## వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని వెనక్కి తీసుకుని ఎంజీఎన్ఆర్ఈజీఏను పునరుద్ధరించేంత వరకూ తాము పోరాడతామని చెప్పారు. దీనిపై పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లోనూ పోరాటం సాగిస్తామని తెలిపారు. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం ఉద్దేశం, గతంలో తీసుకువచ్చిన 'మూడు నల్ల వ్యవసాయ చట్టాల' ఉద్దేశం ఒకటేనని విమర్శించారు. జవహర్ భవన్‌లో గురువారం నాడు జరిగిన నేషనల్ ఎంజీఎన్ఆర్ఈజీఏ కార్మికుల సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు ఉద్దేశానికే చరమగీతం పాడాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. రాజుల పాలనలా ఇండియాను మార్చాలని బీజేపీ అనుకుంటోందన్నారు. పేద ప్రజలందరికీ పని హక్కును ఎంజీఎన్ఆర్ఈజీఏ కల్పిస్తే, ఆ ఉద్దేశాన్ని దెబ్బతీయడమే బీజేపీ, మోదీ కోరిక అని తప్పుబట్టారు. కొద్దికాలం క్రితం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వాళ్లు తెచ్చారని, అంతా కలిసికట్టుగా ప్రభుత్వంపై పోరాటం జరిపామని, రైతులు దాన్ని అడ్డుకున్నారని గుర్తు చేసారు. దాంతో ఆ నల్ల చట్టాలను కేంద్రం రద్దు చేసిందన్నారు. కేంద్రాన్ని అడ్డుకునేందుకు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతిఒక్కరూ ఐక్యంగా నిలబడినప్పుడే కేంద్రం వెనక్కి తగ్గుతుందన్నారు. ఈ సదస్సులో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

(మొదటి పేజీ తరువాయి)

సంస్కరణలు, ఐటీ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిపై నిర్మాణాత్మక చర్చలు జరిపాం. పరస్పర సహాయ సహకారాలతో దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నా. వేర్వేరు రాష్ట్రాలుగా పెట్టుబడుల కోసం పోటీ పడినా.. కలిసి కట్టుగా దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం అని లోకేశ్ తెలిపారు.

# క్యాథ్ ల్యాబ్ సెంటర్ పనుల పరిశీలన

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**చర్చ,గోదావరిఖని:** సింగరేణి ఏరియా హాస్పటల్‌లో ఏర్పాటు చేస్తున్న క్యాథ్ ల్యాబ్ సెంటర్ పనులను గురువారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ జీఎం లలిత్ కుమార్ తో కలిసి పరిశీలించారు.పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్యాథ్ ల్యాబ్ ప్రారంభమైతే రామగుండం పరిసర ప్రాంతాల ప్రజలు గుండె సంబంధిత చికిత్సల కోసం కరీంనగర్, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే మెరుగైన వైద్యం పొందవచ్చని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రాకపోకలకు సౌలభ్యంగా ఉండేలా హాస్పిటల్‌కు రెండు ప్రవేశ మార్గాలు ఉండాలని సూచించారు.
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# సీఎం కప్ 2026 క్రీడలు ప్రారంభించిన సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస్



**చర్చ:వైరా :** వైరా మండలం సిరిపురం కేజీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రామ సర్పచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు సీఎం కప్ పోటీలను ప్రారంభించి పోటీలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం కప్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాలలో క్రీడారంగంలో నైపుణ్యం కలిగిన విద్యార్థులను గుర్తించడం జరుగుతుంది.వారి ప్రతిభను గుర్తించిన అనంతరం నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయిలో,రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక చేసి వారిని ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకు వెళ్లడనికి సీఎం కప్ ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు,ఉప సర్పంచ్ పుష్పవతి,మాజీ సర్పంచ్ తాటి వెంకటేశ్వర్లు, కామినేని శ్రీనివాసరావు,దరిపల్లి నారాయణ, నాంచారీ,తిరపతిమ్మ, కాటమ్మ,మున్నా,పంచాయతీ కార్యదర్శి నాగ శేష రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ ఇనపనూరి కృష్ణమ్మ, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచం సూర్య కుమారీ, పీటీ సభాన,గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణ పనులను అడ్డగించిన గ్రామస్తులు

- గుంటలోకి దిగి మా సమాధుల పైన సెల్ టవర్ నిర్మాణం చేసుకోండి అంటూ నిరసన తెలిపిన గ్రామస్తులు



**చర్చ:వైరా :** వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో సెల్ టవర్ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేకుండా గృహాల మధ్యలో నిర్మిస్తుండగా గ్రామ ప్రజలు సెల్ టవర్ ని వ్యతిరేకిస్తూ పలుమార్లు పనులను అడ్డగించారు అయినా గాని వారు ఇవేమీ పట్టనట్టుగా గ్రామ ప్రజల ప్రాణాలతో చలగాటాలు ఆడుకుంటూ నిర్మాణ పనులను మళ్లీ మొదలుపెట్టారు.గ్రామస్తులు నిర్మాణ పనుల విషయాన్ని తెలుసుకొని గ్రామ ప్రజలందరూ ఒక్కటయి సెల్ టవర్ నిర్మాణ వద్దకు వెళ్లి నిర్మాణానికి తీసిన గుంటలలో దిగి నిరసన తెలిపి మా సమాధులపై మీరు సెల్ టవర్ నిర్మించుకోండి అంటూ కుంటలో దిగి ఆందోళన చేశారు. కొద్దిసేపు గ్రామం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. అనంతరం స్థానిక ఎస? పుష్పాల రామారావు వచ్చి గ్రామస్తులుకి నచ్చజెప్పి కొద్ది రోజులు పనుల్ని ఆపమని సెల్ టవర్ నిర్మాణ యజమానులకు చెప్పగా గ్రామస్తులు ఆందోళనను విరమించుకున్నారు.

# నూతన సమాజం కోసం మున్సిపల్ ఎన్నికల బరిలో బీఎస్పీ

**-జిల్లా ఉపాధ్యక్షులు వేల్పులరామయ్య**



**చర్చ:వైరా :** వైరా మున్సిపల్ ఎన్నికల బరిలో బీఎస్పీ నిలుస్తుందని జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రామయ్య అన్నారు. గురువారం స్థానిక పార్టీ ఆఫీసులో వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ కారుమంచి నాగరాజు తో కలిసి ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. వేల సంవత్సరాలుగా దోపిడి, అణిచివేతకు గురవుతున్న బహుజన సమాజం విముక్తి చెందాలంటే మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో, మాన్యవర్ కాన్షీరామ్ పని విధానంతో ,మాయావతి గారి నాయకత్వంలో ముందుకెళ్తున్న బీఎస్పీ తోనే సాధ్యమని ఆయన అన్నారు. మిగిలిన అన్ని పార్టీలు 10 శాతం ఉన్న ఆధిపత్య కులాల నాయకత్వంలో బంధీయై ఉన్నాయని బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీల నాయకత్వంలో పనిచేసే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీయేనని ఆయన అన్నారు. ప్రధాన స్రవంతి పార్టీలకు దీటుగా ఎన్నికల బరిలో బీఎస్పీ నిలుస్తుందని, బీఎస్పీ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు క్రియాశీలకంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అభివృద్ధి మా విధానం హిందుత్వం మా నినాదం

- కేంద్ర నిధులతోనే కరీంనగర్ కార్పొరేషన్ సహా మున్సిపాలిటీల్లో అభివృద్ధి
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నయాపైసా ఇయ్యలే
- ఎన్నికల వేళ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో ప్రజలను నమ్మించేందుకు కాంగ్రెస్ యత్నం
- బీఆరస్ కు ఓటేయడం దండగ
- బీజేపీని ఆశీర్వదించి అత్యధిక స్థానాల్లో గెలిపించండి
- కేంద్రం నుండి అత్యధిక నిధులతోపాటు సీఎస్సార్ నిధులను తీసుకొస్తా...
- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**చర్చ:-కరీంనగర్ బ్యూరో :** రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జరిగిన అభివృద్ధే ఎజెండాగా ప్రజల్లోకి వెళతామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్మన్, బీఆర?స్ నేత కనుమల్ల విజయ గణపతి కొద్దిసేపటి క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. విజయగణపతి దంపతులిద్దరికీ కాషాయ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారి తో పాటు జమ్మికుంటకు చెందిన పలువురు బీఆరస్ నాయకులు



బీజేపీ కండువా కప్పుకున్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ సహా తన పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరిగిందంటే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే సాధ్యమైందని తెలిపారు. స్మార్ట్ సిటీ, అమ్రుత్ 1, 2, స్వచ్ఛ భారత్ వంటి పథకాలతోపాటు 14, 15, 16వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులతోనే కార్పొరేషన్లు, మున్సిపా లిటీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలోనే రాబోయే ఎన్నికల్లో "అభివృద్దే మా విధానం... హిందుత్వమే మా నినాదం" పేరుతో ప్రజల వద్దకు వెళతామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో మున్సిపాలిటీలకు నయాపైసా ఇయ్యలేదని గుర్తు చేశారు. ఎన్నికలు వస్తున్నయని తెలియడంతో ఓట్ల కోసం అభివృద్ధి పనులకు శంకుస్థాపనల పేరుతో కాంగ్రెస్ నేతలు హడావుడి చేసేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో లేని బీఆరస్ పార్టీకి ఓటేసి ఏం లాభమని, గెలిచిన తరువాత పార్టీ ఫిరాయింపులకు పాల్పడతారని పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు. బీజేపీని ఆశీర్వదించి కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు మున్సిపాలిటీల్లో అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే కేంద్రం నుండి అత్యధిక నిధులు తీసుకురావడంతోపాటు సీఎస్సార్ నిధులను సైతం తీసుకొచ్చి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ మాజీ మేయర్ డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, బీజేపీ జమ్మికుంట నేతలు ఆకుల రాజేందర్, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం

- రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి
- సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల.లక్ష్మీనారాయణ





**చర్చ, సత్తుపల్లి:** ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం అని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా స్థానిక లయన్స్ క్లబ్ సహకారంతో సత్తుపల్లి డిపోలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా ఉండాలని అన్నారు. ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానమని ఈ సందర్భంగా ఆయన అన్నారు రక్తదానానికి మించిన దానం మరొకటి ఉండదని రక్తదానం చేసిన వ్యక్తి మరొకరికి ప్రాణాన్ని ఇచ్చినట్లే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరు ప్రాణదాతలుగా మిగులుతారు అని ఈ సందర్భంగా రక్తదాతలను ఆయన కొనియాడారు. సత్తుపల్లి లైన్స్ క్లబ్ వారి సహకారం మరువలేనిది అని ఆయన అన్నారు. లయన్స్ క్లబ్ సత్తుపల్లి అధ్యక్షులు గోగడ. రవికుమార్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంది అని ముఖ్యంగా రక్తదాన శిబిరం నిర్వహించడంలో సత్తుపల్లి క్లబ్ సహకారం తీసుకోవడం సంతోషకరంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ వా. సాహితి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్, పి రమేష్, వీ జగన్మోహన్రావు, జె సత్యనారాయణ, విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు, ఆర్టీసీ వి బి ఓ కిన్నెర ఆనందరావు, డిఐ ప్రభాకర్, సేఫ్టీ వార్డెన్ రఘురాం, కాంతారావు, ఏడీసీలు వెంకటయ్య, బాలస్వామి, ఇజ్రాయిల్, జాకబ్, ఆనందం, వెల్ఫేర్ కమిటీ మెంబర్ సైదిరెడ్డి ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**చర్చ,కొత్తగూడెం లీగల్:** హత్య కేసులో జీవిత ఖైదీ విధిస్తూ కొత్తగూడెం ప్రధాన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ పాటిల్ వసంత్ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు కు చెందిన మహమ్మద్ మహబూబ్ బాష 25 ఆగస్టు 8 న తాను మణుగూరు పోలీస్ వారికి ఇచ్చిన ఫిర్యాదు లో తన తో కలిసి నలుగురు అన్నదమ్ములు ముగ్గురు అక్క చెల్లెళ్ల ల మీద తన తల్లి ఏం.డి.లాల్ బీ తమ పేరు మీద 12 సంవత్సరంల క్రితం డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేసినద ని అవి అన్నదమ్ము లందరూ సమానంగా పంచుకోమని చెప్పగా హామీ ఇచ్చాను. అని ఫిక్స్ డిపాజిట్ ను రద్దు చేసి డబ్బులు తీసుకోగా 8 లక్షలు రాగా అట్టి డబ్బులు నలుగురం అన్నదమ్ముల పంచుకుందామని మా మూడవ అన్న మహమ్మద్ ఇబ్రహీం సుందరయ్య నగర్ మణుగూరు కు చెందిన మా అన్న మహమ్మద్ ఇబ్రహీం మాపై గొడవ చేస్తూ డబ్బులు నాకు సగం రావాలని నా ఒక్కని కే సగం వాటా ఇవ్వలేదని గొడవ పడ్డాడు అప్పటినుండి మూడవ అన్న మహమ్మద్ ఇబ్రహీం మాపై కక్ష పెంచుకొని మమ్మల్ని చంపుతానని బెదిరించే వాడు. పార్టీ డబ్బులు సగం ఇవ్వలేదని తనతో తన భార్యతో గొడవ పడినాడ ని వారి అంతు చూస్తామని మిమ్మల్ని భూమి మీద బతకానివ్వన ని బెదిరించేవాడ ని సుమారు వారం రోజుల క్రితం కూడా ఇబ్రహీం తన ఇంటి దగ్గరికి వచ్చి బెదిరించాడని తన భార్య హబీబిబి ప్రతి ఈరోజు ఉదయం నీటి పంపు దగ్గరికి వెళ్లి నీళ్లు తీసుకొని వస్తుందని అలాగే 2020 ఆగస్టు 8 న ఉదయం 7:30 కు నీటి కొరకు వెళుచుండ గా వెనుక నుండి మహమ్మద్ ఇబ్రహీం వచ్చి పొడవైన కత్తితో మెడమీద నరికి పారిపోయినాడు. చుట్టుపక్కల వారు 108 ను పిలిపించ గా వచ్చి పరీక్షించగా అక్కడే తన భార్య చనిపోయినదని ఏం.డి.ఇబ్రహీం కు సగం డబ్బులు ఇవ్వలేదని కక్ష పెంచుకొని కిరాతకంగా చంపాడని తగిన చర్య తీసుకోమని మణుగూరు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం .ఏ. షూ కూర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారని, మరియు అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. భాను ప్రకాష్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు. మహమ్మద్ ఇబ్రహీం పై నేరాభియోగము రుజువు అయినదని కోర్టు భావించి జీవిత ఖైదు మరియు రూ .1,000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పి.వి.డి. లక్ష్మి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ప్రస్తుత మణుగూరు ఎస్. హెచ్. ఓ. పి. నాగబాబు కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ .వీరబాబు,( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )పిసి ఎం. అశోక్ లు సహకరించారు.

# ఇంటింటికి సిపిఎం కార్యక్రమం

- చట్టబద్ధమైన పని హక్కును పటిష్ట పరచాలి
- గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి
- ఇంటింటికి సిపిఎం ఉపాధి ప్రచార ఆందోళన కార్యక్రమం
- సిపిఎం జిల్లా నేత యర్రంశెట్టి నాగేంద్రరావు



**చర్చ : ప్రతినిధి కుక్కునూరు :** కుక్కునూరు జనవరి 22: విబిజీ రామ్ జి 2025 కార్పొరేట్ చట్టాన్ని రద్దు చేసి, 2005 ఉపాది హామి చట్టాన్ని పునరుద్ధరించాలి అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు ఉపాధిని మీరు వీర్యం చేసే కొత్త చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ గోడ పత్రికలను విడుదల చేసి అనంతరం కుక్కునూరు మండల కేంద్రంలో ఇంటింటికి సీపీఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు యర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు పని హక్కుగా ఉన్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబిజీ రామ్ జీ స్కీమ్ పథకంగా మార్చివేసింది. మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన 2025 ఉపాధి చట్టం' భారతదేశ గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, ఎ నిరుద్యోగ యువత మరియు మహిళలపై కేంద్రం బహిరంగ యుద్ధాన్ని ప్రకటించింది. 2005 ఉపాధి హామీ చట్టాన్ని ప్రజలు సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్నది. ఈ చట్టబద్ధమైన పని హక్కును కేంద్రం లాక్కుంటుంది. కార్పొరేట్ లాభాల కోసం పేదల బతుకులను బలిపెడుతుంది. కేంద్ర ప్రభుత్వం ధయాదాక్షణ్యాలతో వారు చూపిన్పుడే గ్రామీణ ఉపాధి హామీ పని ఉంటుంది. కేంద్రం నిధుల్ని 90% నుండి 60% కు కత్తిరించి రాష్ట్రాలపై 10% నుండి 40% భారం మోపింది. మహనీయులు మహాత్మాగాంధీ పేరు తొలగించి 'నాథురామ్' పేరు పెట్టారు. ఈ నేపథ్యంలో, 2005 గ్రామీణ పేదలకు ఉపాధి హక్కు పరిరక్షణకై నిర్ణయం చేసిన చట్టా న్ని ఎ పునరుద్ధరించాలి. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షి చుకోవాల్సిన బాధ్యత అందిరిపై ఉంది. 2025 నల్ల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త ప్రజలంతా గొం తేతత్తాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్య దర్శి యర్నం సాయికిరణ్ నాయకులు తిరోజుల సురేష్, రమేష్,కిషోర్,వెంకట్రావు,వెంకటేష్,లక్ష్మణ్తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐలో చేరిన యువత

- కండువాలు కప్పిన ఆహ్వానించిన కూనంనేని
- యువతరంతోనే దేశాభివృద్ధి



**చర్చ, కొత్తగూడెం:** యువ తరంతోనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని, సిపిఐలో చేరేందుకు యువత ముందుకు రావడం అభినంద నీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల? కూనంనేని సాంబశివ రావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలోని 8వ డివిజన్(పాల్వంచ) కు చెందిన పలువురు యువకులు కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సమక్ష్యంలో గురువారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూనంనేని వారికి జిల్లా సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశప్రగతి యువతపై ఆధారపడి ఉందని, యువకులు కమ్యూనిస్టు భావాజాలాన్ని ఒంటపట్టించుకుని ప్రజా సమస్యల వరిష్కారానికి పోరాటాలు చేసేందుకు కృషి చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలో చేరిన యువత వారివారి ప్రాంతాల్లో ఉన్న సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి పాటుపడాలని, ప్రతీ సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపిన నాడు ఓ కమ్యూనిస్టుగా పొందె సంతృప్తి వేరుగా ఉంటుందని తెలిపారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో పార్టీ తీసుకునే నిర్ణయాను సారంగా వని చేయాలని, అభ్యర్థుల గెలుపై లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కే రవీంద్రబాబు, జి ప్రశాంత్, పి మధు, సిహెచ్ సాయికిరణ్, కే హుస్సేన్, కే శివప్రసాద్, కే నాగేంద్రబాబు, కేసతీష్, కే మోహన్, ఎంజవన్నల ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్ తదితరులున్నారు.

# మార్కోడు ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** మార్కోడు గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, హాస్టల్ గదులు, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్ తదితర మౌలిక వసతులను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. మరుగుదొడ్ల పరిశీలన సమయంలో నీటి సరఫరా సక్రమంగా లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, తక్షణమే చర్యలు తీసుకొని నిరంతర నీటి సరఫరా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో పాఠశాల భవనంలో లికేజీ సమస్య ఉన్నట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, అవసరమైన మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. డైనింగ్ హాల్?ను పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్లు, వంట నిర్వహణ విధానాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు శుభ్రమైన, పోషకాహారంతో కూడిన రుచికరమైన భోజనం తప్పనిసరిగా అందించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణానికి అవసరమైన నివేదికలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వంటకట్టెలపై ఆధారపడుతున్న పరిస్థితిని గమనించిన కలెక్టర్, గ్యాస్ సరఫరా ఏర్పాట్లకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మూడవ, ఆరవ, ఎనిమిదవ తరగతుల గదులను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యను అభ్యసించడంలో శ్రద్ధ చూపాలని, జీవిత లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమయాన్ని వృథా చేయకుండా చదువుపై పూర్తి దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల చదవడం, రాయడం నైపుణ్యాలను పరిశీలిస్తూ బోర్డుపై రాయించి, పుస్తకాలు చదివించి వారి అభ్యాస స్థాయిని పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షిత వాతావరణంతో పాటు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, పోషకాహారం తప్పనిసరిగా అందాలని తెలిపారు. పాఠశాలల నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని, చిన్న లోపం కూడా విద్యార్థుల ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు. మరుగుదొడ్లు, నీటి సరఫరా, హాస్టల్ వసతులు ఎల్లప్పుడూ సక్రమంగా ఉండేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మార్కోడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న కొత్త తరగతి గదులు, కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్, మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి, పది రోజుల్లోగా అన్ని పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, ఎలాంటి లోపాలు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తగా చేపడుతున్న నిర్మాణాలకు అవసరమైన విద్యుతీకరణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెం ట ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య, రామకృష్ణ, బోధన, బో ధనే తర సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పా ల్గొన్నారు.

# రేగళ్ల, శేఖరం బంజర్ ఆరోగ్య కేంద్రాల తనిఖీ: డీఎంహెచ్ఓ డా. తుకారాం రాథోడ్







**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శేఖరం బంజర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రమదానం -- సమిష్టి భోజనం కార్యక్రమాన్ని పరిశీలించారు. కేంద్ర పరిసరాల పరిశుభ్రత, వాడకం లేని పరికరాలను తొలగించిన విధానంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా శేఖరం బంజర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్?లో నూతనంగా ఏర్పాటు చేసిన మీటింగ్ హాల్ నిర్వహణపై సమీక్ష నిర్వహించి, అక్కడ జరుగుతున్న పనితీరును నిశితంగా పరిశీలించారు. అనంతరం జిల్లా కార్యాలయంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి, జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో డెమో నాగలక్ష్మి, డిపి ఎం ఓ మోహన్, డిపి యు సలితతో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# లచ్చన్నగూడెం ఐకెపి కొనుగోలు కేంద్రానికి ధాన్యం అమ్మిన రైతులకు చుక్కెదురు”

- మిల్లర్ల దగాతో లక్షల రూపాయలు నష్ట పోయామంటు రైతులు ధర్నా”
- నాయబ్ తహశీల్దార్ బంతిరాం కు వినతి”



**చర్చ, సత్తుపల్లి:** ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో గల లచ్చన్నగూడెం గ్రామంలో గతేడాది సారవ వరి పంట కొనుగోలు చేసే దానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మిన రైతులకు చుక్కెదురు అయ్యింది. నేలకొండపల్లి కు చెందిన సహస్ర రైస్ మిల్లు,అరుణాచల శివ రైస్ మిల్లు ల యాజమాన్యాలు క్వింటా ధాన్యానికి 14 కేజీలు చొప్పున కటింగ్ చేసి ట్రక్ షీట్ లలో రాసి పంపి అట్టి వాటికి మాత్రమే సొమ్ము జమ చేశాక నష్టపోయిన 24 మంది రైతులు తాము మోస పోయామని తెలుసుకున్నారు. సుమారుగా బోనస్ తో కలిపి 30 లక్షలవరకు నష్టపోయినట్లు నిర్ధారణకు వచ్చి గురువారం తమకు న్యాయం చేయాలని మిల్లర్ల దగాతో లక్షల రూపాయలు నష్టం జరిగిందని,అట్టి మిల్లర్లకు లైసెన్సులు రద్దు చేయాలని కోరుతూ ప్రదర్శన చేసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. నాయబ్ తహశీల్దార్ బంతిరాం కు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఆయన స్పందిస్తూ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ముందు చెప్పారు గానీ కేజీ లు సంఖ్య చెప్పలేదని,ట్రక్ షీట్ లో ఐకెపి సిబ్బంది రాసిన బస్తాల సంఖ్యను,క్వింటాళ్ల సంఖ్యను మిల్లర్లు ఎలా కొట్టి వేసి తక్కువుగా రాసి సంతకం పెట్టి ముద్ర వేస్తారని,గ్రేడ్ ఏ అని నిరా రించి రాసి కోత ఎలా విధిస్తారని ఆవేదనను నాయబ్ తహశీల్దార్ బంతిరాం వద్ద వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో :సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్ర శేఖర్ ,బాధిత రైతులు ఇమ్మడి మల్లేశ్వరరావు,నాయుడు శ్రీనివాస రావు ,బోయినపల్లి సత్యనారాయణ,రాయల నరసిం హారా వు,ఇ మ్మడి శంకర్ రావు,అన్నపురెడ్డి కృష్ణయ్య,పతేపరుపు అం జారా వు, హనుమంతరావు,మాణికల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా రూరల్ మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**చర్చ:వైరా :** ఈరోజు వైరా రూరల్ మండలం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్?ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్?ను వైరా ఎస్సై పుష్పాల రామారావు గారు తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోగిరిజన సంఘం నాయకులు భూక్య వీరభద్రం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ, తూము సుధాకర్,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు,సిఐటియు నాయకులు బాజోజు రమణ,సుంకర తోట నాగేశ్వరరావు మహిళా సంఘం (ఐద్వా) డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత,బాణాల వెంకటరావమ్మ,రైస్ సంఘం టౌన్ కార్యదర్శి చింత నిప్పు చలపతి,వంగర సుధాకర్, వాసంగుల చలపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘం చేపడుతున్న కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు

# నేడు టిఆర?స్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- హాజరుకానున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- మిట్టపల్లి గార్డెన్స్ లో ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం



**చర్చ:వైరా :** నేడు టిఆరస్ వైరా మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని స్థానిక మిట్టపల్లి గార్డెన్స్ లో నిర్వహించినట్లు వైరా మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మద్దెల రవి విలేకరుల సమావేశంలో గురువారం టిఆరస్ ముఖ్య నాయకులు కట్టా కృష్ణార్జునరావు స్వగృహంలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆరస్ వైరా మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం స్థానిక మిట్టపల్లి గార్డెన్స్ లో నిర్వహిస్తున్నామని వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో ఉన్న టిఆరస్ ముఖ్య కార్యకర్తలు సమావేశానికి హాజరుకావాలని పార్టీ దిశా నిర్దేశాన్ని పువ్వాడ అజయ్ గారు నిర్ణయిస్తారని తెలిపారు ఉదయం 10:00 కల్లా ముఖ్య కార్యకర్తలు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు

# జూలూరుపాడు లో పర్మనెంట్ మార్కెట్ పనులు ప్రారంభించాలి సిపిఎం డిమాండ్



**చర్చ, జూలూరుపాడు:** జూలూరుపాడు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ గురువారం పత్తి మార్కెట్ ని సందర్శించి మాట్లాడుతూ, తెల్ల బంగారానికి నిలయమైన జూలూరుపాడులో అనేక సంవత్సరాలుగా ఎదురుచూపులు గా మారిన శాశ్వత మార్కెటు పనులను త్వరగా ప్రారంభించాలని ఒకనాడు సిపిఎం పార్టీ పోరాట ఫలితంతో అధికారులు సబ్ మార్కెట్ను ఏర్పాటు చేసి గత సంవత్సరం దాకా జెండా పాట నిర్వహించి పత్తి కొనుగోలు కొనసాగించారని కానీ ఈ సంవత్సరం సీజన్ ప్రారంభ దశలో ప్రభుత్వం పత్తి మార్కెట్ ను సాంక్షన్ చేసి నిధులు కేటాయించి టెండర్లు పిలవగా టెండర్ దక్కించుకున్న గుత్తేదారు నేటికీ మూడు నెలలు అవుతున్నా పనులు ప్రారంభించలేదని, తక్షణమే మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభించాలని అయినా అన్నారు లేనియెడల వేలాదిమందికి హమాలీలకు జీవనాధారమైన జూలూరుపాడు మార్కెట్ పరిసర ప్రాంతాల రైతాంగానికి సౌలభ్యంగా ఉన్న మార్కెట్ పనులు ప్రారంభించక పోతే ఈ ప్రాంతంలో రైతులు మరియు అమాలీలను కలుపుకొని సిపిఎం పార్టీ మరో పోరాటానికి సిద్ధమవుతుందని పనులు ప్రారంభించే అంతవరకు రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసనలకు పిలుపుని ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి బోడ అభిమిత్ర పార్టీ శాఖ కార్యదర్శి ఇల్లంగి సీతారాములు హమాలీ మేస్త్రిలు పోతురాజు బోడయ్య జాన్ మేస్త్రి సుందరం మేస్త్రి హమాలీలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం క్యాలెండర్?ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 క్యాలెండర్?ను భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కన్వీనర్ కె. రాఘవులు, కొత్తగూడెం డివిజన్ ఇన్‌చార్జ్ ప్రెసిడెంట్ కే. కోటేశ్వరరావు, సభ్యులు ఎస్. రాంబాబు, ఏ. ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
జనవరి 23, 2026



## అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా)

- మహిళా సంఘం జాతీయ మహాసభలు పోస్ట్ ఆవిష్కరించిన సత్తుపల్లిశాసనసభ్యులు మట్టా రాగమయి...






**చర్చ, సత్తుపల్లి:**అఖిలభారత మహాసభలు హైదరాబాద్ నగరంలో ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు జరిగే ఐద్వా జాతీయ మహాసభలు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది,ఐద్వా 14వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ ఆల్ ఇండియా మహాసభలు జయప్రదంగా జరగాలని మహిళా హక్కులు కోసం నిరంతరం పనిచేస్తున్న ఐద్వా జాతీయ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధికి తోడ్పాటు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ ట్రెజరర్ కోశాధికారి మాచర్ల భారతి రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం కరుణ, సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు చెరకు రత్నకుమారి కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి జాజిరి జ్యోతి మిట్టపల్లి నాగమణి పుష్పవల్లి పాకలపాటి ఝాన్సీ రాణి రుద్రమ తదితర మహిళలు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయాలలో సీట్లు సాధించిన (2025-26) ఇల్లందు విద్యార్థులు



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**నవోదయ విద్యాలయాలలో 2025-26 కు సీట్లు సాధించిన ఇల్లందు విద్యార్థులు లావణ్యతేజ మరియు జ్ఞానేశ్వర్ లను ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్ఫూర్తి క్లబ్ ఘనంగా అభినందించి సన్మానించింది.ఈ సందర్భంగా క్లబ్ ప్రసిడెంట్ ముత్తేబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ, కష్టపడి చదివి ప్రతిభను చాటిన విద్యార్థులు జిల్లాకు గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ అభినందన కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అకి శ్రీనివాసరావు,అనిల్ కుమార్, కృష్ణవేణి పాల్గొని విద్యార్థులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి విజయాలు మరెందరికో ప్రేరణగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.

## హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి



**చర్చ:- హుస్నాబాద్:**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన బత్తుల శంకర్ బాబు గురువారం రోజు కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్య క్షుడు బ త్తుల శంకర్ బాబు మర్యాద పూర్వ కంగా కలి సారు. ఈ సందర్భంగా బండి సం జయ్ కు మార్ గారు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హు స్నాబాద్ మునిసి పా లిటీ పై బీజేపీ జెండా ఎగరవేయాలని, కష్టపడి పని చేయాలని, హుస్నాబాద్ పట్టణాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని, ప్రజల ఆలోచన,ఆశీర్వాదం, నమ్మకం, బీజేపీ పార్టీపై ఉందని ఈసారి హుస్నాబాద్ మునిసిపల్ కైవసం చేసుకోవాలని సూచించారు.

## ఖమ్మం జిల్లా టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా హెచ్ వెంకటేశ్వరరావు



**చర్చ, సత్తుపల్లి:**టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ జాతీయ మరియు ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా ప్రకటించడం జరిగినది.సత్తుపల్లి నియోజ కవర్గంలో కాకర్లపల్లి గ్రామానికి చెందిన టి ఎమ్మా ర్పీఎస్ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి గత 28 సంవత్సరాల కాలంలో ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన వ్యక్తిగా హెచ్ వెంకటేశ్వరరావు కి పేరు ఉంది,రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏ కార్యచరణ ఇచ్చిన ముందుండి నడిపించిన వ్యక్తి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల హక్కులకై పోరాడిన వ్యక్తి సంఘాన్ని ముందుండి నడిపించిన హెచ్ వెంకటేశ్వరరావు అని రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి మేళ్లచెరువు నాగేశ్వరావు సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి హెచ్ హరీష్ మాదిగ వేంసూరు మండల అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు కల్లూరు మండల అధ్యక్షులు వేల్పుల జానీ ఖమ్మం జిల్లా నాయకులు పొట్ట పింజర వెంకటరత్నం ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహా విద్యార్థి సంఘ అధ్యక్షులు కర్ష ఉపేందర్ మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి కురి నరసింహా చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు ఖమ్మం జిల్లా కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేసినారు.

## ఇకపై ఆన్లైన్ ద్వారానే ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 'మన ఇసుక వాహనం' పైలట్ ప్రాజెక్ట్ అమలు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**తెలంగాణ రాష్ట్రంలో ఇసుక రవాణా, సరఫరా వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా, నియంత్రిత విధానంలో అమలు చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ సాండ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వలు, అవినీతి వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కొత్త విధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న ఈ విధానాన్ని ముందుగా పైలట్ ప్రాజెక్ట్‌గా జిల్లాలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యం లో తెలంగాణ రాష్ట్ర గనులు భూగర్భ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ స్టేట్ మినరల్ డెవల ప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎండీసీ) అధికారులు సంయుక్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్లు, ఎంపిడివోలు, ఆర్డీవోలు, పంచాయతీ సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ వ్యవస్థ పని విధానం, ఇసుక బుకింగ్ విధానం, రవాణా అనుమతులు, జీపీఎస్ ట్రాకింగ్, చెల్లింపుల విధానం, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇకపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగా 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ సిస్టమ్ ద్వారానే జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ నిర్మాణ పనులు, ప్రభుత్వ అభివృ ద్ధి కార్యక్రమాలు సహా అన్ని అవసరాల కోసం మాన్యువల్ కూపన్లను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అనుమతి, ప్రతి రవాణా, ప్రతి లావాదేవీ పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే జరుగుతుందని, ఇందులో ఎలాంటి మానవ జోక్యం ఉండదని అన్నారు.మండలాల వారీగా ఇసుకకు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా తక్షణమే ఇసుక లభ్యత ఉన్న రీచ్‌లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గుర్తించిన రీచ్?ల వివరాలు, రవాణా సామర్థ్యం, రోజువారీ సరఫరా వివరాలను సమగ్రంగా ఏడి మైన్స్ కార్యాలయానికి నివేదించాలని సూచించారు. తద్వారా ఇసుక కొరత లేకుండా ప్రజలకు సకాలంలో సరఫరా చేయవచ్చని తెలిపారు.ఈ కొత్త విధానం సమర్థవంతంగా అమలవ్వాలంటే అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తాసిల్దార్లు, ఎంపిడివోలు, ఆర్డీవోలు, పంచాయతీ సెక్రటరీలు సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికారులు ఈ వ్యవస్థపై పూర్తి స్థాయిలో శిక్షణ పొందారని, ఫీల్డ్ స్థాయిలో కూడా పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వలు, ధరల పెంపు వంటి అంశాలపై కఠిన నియంత్రణ చర్యలు అమల్లోకి వస్తాయని హెచ్చరించారు. ఈ ఆన్లైన్ సిస్టమ్ ద్వారా ప్రజలకు పారదర్శకంగా, వేగంగా, నమ్మకంగా, అవినీతి రహితంగా ఇసుక లభ్యత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు తెలిపారు.ఈ అవగాహన సదస్సులో ఏడి మైనింగ్ అధికారులు, పిఓ --టీజీఎండీసీ, సిజిజి (హైదరాబాద్) ప్రతినిధులు, మండల స్థాయి తహసిల్దార్లు (ఎంఆర ఒ), ఎంపిడివోలు (ఎంపీడీఓ లు) తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను పాటించడం మనందరి బాధ్యత : కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

- కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే






**చర్చ, కొత్తగూడెం:**కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతు బజార్ వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతిష్టాత్మకంగా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పట్టణ స్థానికులు,వ్యాపారస్తులు,ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రత్యేక రోడ్డు ప్రమాదాలకు గురై చాలామంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పోలీసు వారు తీసుకునే చర్యలకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు.ప్రజల ప్రాణాలను కాపాడటంలో భాగంగానే నిత్యం పోలీసులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించే విధంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.హెల్మెట్ ధరించి ప్రయాణించటం వలన ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారుఅనే కార్యక్రమంతో ప్రతిష్టాత్మకంగా కేవలం రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం పోలీసులు శ్రమించడం హర్షనీ యమని కొనియాడారు.ప్రజల భద్రత,సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న పోలీస్ శాఖకు ఈ సందర్భంగా ధన్య వాదాలు తెలి పారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ ప్రతాప్,3టౌన్ సీఐ శివప్రసాద్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమ ణారె డ్డి, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్,ఎస్సై విజయ కుమారి,తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది

- కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడ్పుల గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు










**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడ్పులగూడెం ఆదివాసీ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,ఇల్లందు సీఐ సురేష్,టేకులపల్లి సీఐ సత్యనారాయణ,గుండాల సీఐ తిరుపతి,ఎస్సైలు రాజేందర్,రవూఫ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసీల సంక్షేమం,అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు.మత్తు పదార్థాల వినియోగం,రోడ్డు ప్రమాదాలు,సైబర్ క్రైమ్స్,పోక్సో కేసుల గురించి గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిత్యం హెల్మెట్ ధరించి మాత్రమే ద్విచక్ర వాహనాలను నడపాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు.అనంతరం ఎస్పీ గారి చేతుల మీదుగా అక్కడ నివసించే 100 కుటుంబాల వారికి హెల్మెట్లు,దుప్పట్లు పంపిణీ చేశారు.పిల్లలకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలోని యువతకు ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంటును ఎస్పీ ప్రారంభించారు.అనంతరం కొమరారం పోలీస్ స్టేషన్ ను సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అక్కడ విధులలో ఉండే అధికారులు,సిబ్బంది కొరకు నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ క్వార్టర్స్ పనులను పరిశీలించారు.

శుక్రవారం,
జనవరి 23, 2026
నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



# కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి



**చర్చ :- హుస్నాబాద్:** సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తుంగలో తొక్కుతున్న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య, నారాయణ,రావుస్, ఎస్సార్, ఆల్ ఫోర్స్, కార్పొరేట్ విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలిసావుల ఆదిత్య -ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగావ్యవహరిస్తున్న సిద్దిపేట జిల్లా కేంద్రంలో పైన పేర్కొన్న విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలని ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య డిమాండ్ చేశారుఈరోజు సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి గారికి కంప్లైంట్ ఇచ్చిన తర్వాత ఆదిత్య మాట్లాడుతూ"అక్టోబర్ 2025 వరకే 100% ఫీజు కట్టాలని విద్యార్థులను వేధింపులకు గురి చేస్తూ మానసికంగా కృంగదీస్తున్నారన్నారు40 శాతం ఫీజు కట్టినా 100% ఫీజు కట్టలేదని విద్యార్థులను అందరి ముందు శారీరకంగా హింసిస్తూ వివక్ష చూపిస్తూ తరగతి బయట గంటలు గంటలు నిల్చోబెడుతున్నారు అక్కడ కాకపోతే ప్రిన్సిపల్ రూమ్ లో ఆఫీస్ దగ్గర నిల్చోబెట్టడం ఎగ్జామ్స్ రాయనీయకపోవడం చేస్తున్నారు 30%- 40% లేక 50% పే చేసినా సరే అందరు పిల్లలతో కాకుండా బయట వరండా పైన నిల్చో పెడుతున్నారు
ఈ విధంగా ఫీజుల కోసం పిల్లలను వేధింపులకు గురి చేస్తున్నారన్నారుటార్గెట్ల పేరుతో పిల్లలను చులకన చేసే అందరి ముందు తిట్టడం అవమాన పరచడం చేస్తున్నారన్నారు అలాగే మార్కుల ఆధారంగా టాపర్ బ్యాచ్, డల్ బ్యాచ్ లుగా విద్యార్థులను వేరుచేసి కించపరుస్తున్నారన్నారు. ఈ విధంగా కార్పొరేట్ విద్యాసంస్థలు సెక్షన్ల దందాలు చేస్తున్నారన్నారు
ఈ సెక్షన్ దందాలకు అధికారులు చెక్ పెట్టాల్సిన అవసరం ఉందిసుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం విద్యార్థుల రక్షణకు మానసిక ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన నిబంధనలను తెచ్చింది ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అన్ని విద్యాసంస్థలు పాటించాలి కానీ శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఈ ఉత్తర్వులను తుంగలో తొక్కుతున్నాయి
ఈ మానసిక ఆరోగ్య పాలసీని విద్యాసంస్థలు అమలు చేయాలి కానీ ఈ కార్పొరేట్ విద్యా సంస్థలు వారి వెబ్సైట్లో ఈ పాలసీని ఎప్పుడు అప్డేట్ చేయడం లేదు నోటీస్ బోర్డ్ లో డిస్ప్లే చేయడం లేదుసుప్రీంకోర్టు రూల్స్ బ్రేక్ చేస్తున్నందున కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలిసుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం 100 కంటే ఎక్కువ విద్యార్థులు గల పాఠశాలలో ఒక క్వాలిఫై సైకాలజిస్ట్ గాని కౌన్సిలర్ గాని నియమించుకోవాలి
అది కూడా ఈ కార్పొరేట్ విద్యా సంస్థలలో చేయడం లేదు వ్యతిరేకంగా ఏబీవీపీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టనుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సంఘటన మంత్రి లక్ష్మీపతి, నగర కార్యదర్శి పరుశురాం, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ భాను విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్





**చర్చ:- హుస్నాబాద్:** పట్టణంలో గురువారం రోజు మున్సిపల్ ఎలక్షన్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గడపగడపకు ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ 100 సంవత్సరాలకు కూడా గ్యారెంటీ లు అమలు చేయలేరు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్తెలంగాణ రాష్ట్రంలో రెండు సంవత్సరా ల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అమలు గాని హామీలు ఇచ్చి ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇచ్చి భద్రంగా ఉంచుకోవాలని చెప్పి నమ్మబలికి గద్దెనెక్కి 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ఉచిత బస్సు తోటి సరిపుచ్చుకుని మిగతా హామీలు తుంగలో తొక్కిన కాంగ్రెస్ పార్టీ కి ఓటు అడిగే నైతిక హక్కు లేదని ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని గురువారంరోజు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రం మున్సిపల్ పరిధి పట్టణంలో ఇంటింటికి బాకీ పడ్డ గ్యారెంటీ కార్డు పంపిణీ చేస్తూ ప్రజలతో మమేకమై గత బి ఆర్ ఎస్, పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేస్తూ గత ప్రభుత్వ హయాంలోనే హుస్నాబాద్ పట్టణం గానీ నియోజకవర్గం గానీ అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్,అన్నారు హుస్నాబాద్ పట్టణ ప్రజలు గ్యారెంటీ కార్డుతో అబద్ధాలతో గద్దెనెక్కి ప్రజలను నయవంచన వేస్తున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పి కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎటు పోయింది వృద్ధులకు వితంతువులకు 4వేలపించిన ఏమైంది వికలాంగులకు 6000 పెంచిన ఏమైంది రైతు బంధు ఏమైంది రుణమాఫీ ఏమైంది ప్రతిదీ కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని ఒప్పుకున్న హామీలు అమలు అయ్యేంతవరకు పోరాటం చేయాలని అమలు గాని హామీలు ఇచ్చి విఫలమైన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతూ నిలదీయాలని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో దీ=యా అభ్యర్థులకు కారు గుర్తుపైన ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని గడపగడపకు ప్రతి ఒక్క కుటుంబంతో మమేకమవుతున్న సతీష్ కుమార్ కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంపిణీ చేశారు వారి వెంట హుస్నాబాద్ పట్టణ నాయకులు కార్యకర్తల అభిమానులు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు

# మాజీ మేయర్ అవినీతి పై ఆరోపణలు

- అవినీతి అనకొండ సునీల్ రావును ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయం..
- ప్రజలను పీడించి వందలాది కోట్లు అక్రమంగా సంపాదించారు..
- డివిజన్ ప్రజలే ఛీ కొడుతున్నారు..
- నీతికి నిజాయితీకి మారుపేరు రిటైర్డ్ అధికారి రాజన్న గౌడ్ భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నారు.
- ధైర్యంగా సాహసం ముందుకు రావడం అభినందనీయం..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..
- వెలిచాల సమక్షంలో 150 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ రాజన్న గౌడ్..



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** ప్రపంచంలోనే ఎక్కడా లేని భయంకరమైన అవినీతి అనకొండ సునీల్ రావును ఆ డివిజన్ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. కరీంనగర్ మేయర్ గా ఉన్న సమయంలో వందలాది కోట్ల అవినీతికి పాల్పడి, ప్రజలను పీడించి దౌర్జన్యాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఇల్లు కట్టాలన్న, అపార్ట్మెంట్ నిర్మించాలన్న, షాపు పెట్టుకోవాలన్నా సునీల్ రావు డబ్బులు దండుకునేవారని ప్రజలే బహిరంగంగా చెప్పుకుంటున్నారని ఆరోపించారు. అలాంటి ఆవినీతి ఆనకొండ సునీల్ రావును డివిజన్ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించబోతున్నారన్నారు. గురువారం కొత్తపెల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో 42వ డివిజన్ కు చెందిన పశుసంవర్ధక శాఖ రిటైర్డ్ జిల్లా అధికారి డాక్టర్ పంజాల రాజన్న గౌడ్ 150 మంది డివిజన్ ప్రజలు, మహిళలు యువకులతో కలిసి వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. డాక్టర్ రాజన్న గౌడ్ కు రాజేందర్రావు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్రావు మాట్లాడుతూ 42వ డివిజన్ కు చెందిన రాజన్న గౌడ్ నీతికి, నిజాయితీకి మారుపేరని, విద్యార్థి నేతగా ఉన్న సమయంలో అలుపెరగని ప్రజా పోరాటం చేశారనశ్రీన్నారు. ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని తెలిపారు. పశుసంవర్ధక శాఖలో ఉన్నతాధికారిగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. దాదాపు 40 సంవత్సరాలు పాటు అధికారిగా అత్యుత్తమ సేవలందించారని, అలాంటి రాజన్న గౌడ్ తన ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఏ సాయం కావాలన్నా వెన్నంటే ఉండి, సాయం అందించే మనస్తత్వం కలిగిన వ్యక్తి డాక్టర్ రాజన్న గౌడ్ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో రాజన్న గౌడ్ కు సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాజన్న గౌడ్ కు అత్యంత గౌర వం ఇస్తామన్నారు. భయంకరమైన అవినీతి అనకొండ మాజీ మేయర్ పై నీతిగా, నిజాయితీగా వ్యవహరించే రాజన్న గౌడ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని తెలిపారు. మాజీ మేయర్ సునీల్ రావు వందలాదికోట్లు ప్రజలను పీడించి అక్రమంగా సంపాదించారని, చరిత్రలో భయంకరమైన అవినీతి ఆనకొండ ఎక్కడా లేరని మండిపడ్డారు. సునీల్ రావు అవినీతినీ చరిత్రలో చెరిపి వేయలేమని, అంత అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. పట్టణ ప్రజల అసహ్యించుకుంటున్నారని, చిత్కరిస్తున్నారని, అలాంటి వ్యక్తికి తగిన గుణపాఠం ప్రజలు చెప్పబోతున్నారని రాజేందర్రావు అన్నారు. అలాంటి సునీల్ రావును డివిజన్ ప్రజలు ఘోరంగా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 42వ డివిజన్ లో అవినీతికి, నీతికి మధ్య పోటీ జరుగుతున్నదని, నీతిగా, నిజాయితీగా వ్యవహరించే రాజన్న గౌడ్ ను ప్రజలు గెలిపించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నగరపాలక సంస్థ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా సమష్టిగా కృషి చేస్తున్నామని రాజేందర్రావు అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ రాజన్న గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే ఎనలేని గౌరవం, ఇష్టమని తెలిపారు. సుదీర్ఘకాలంగా పశు సంవర్ధక శాఖలో అధికారిగా పని చేశానని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానన్నారు. డివిజన్ ప్రజలను పీడించిన వ్యక్తి సునీల్ రావ్ అని, ఆయనను ఓడించేందుకు డివిజన్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. సునీల్ రావు అవినీతిని అడ్డుకునేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారని, వెలిచాల రాజేందర్రావు మార్గదర్శకంలో, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని రాజన్న గౌడ్ తెలిపారు. 42 వ డివిజన్ ప్రజల ఆశీర్వాదం అండదండలతో కార్పొరేటర్ గా మంచి మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. పంజాల రాజన్న గౌడ్ తో పాటు మహిళలు యువకులు డివిజన్ ప్రజలు దాదాపు 150 మందికి రాజేందర్ రావ్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆకుల నరసన్న, ఆర్ష మల్లేశం, మల్లికార్జున రాజేందర్, గుడూరి మురళి, కోటగిరి భూమా గౌడ్, వేల్పుల వెంకటేష్ , పడాల అజయ్ గౌడ్, కొత్తూరు జగన్ గౌడ్, నేరేళ్ల నాగన్న గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ప్రజలు, యువకులు, మహిళలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణను ప్రశంసించిన రాజస్థాన్ బృందం





**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ తీరును రాజస్థాన్ అధికారుల బృందం పరిశీలించి ప్రశంసించింది. రామడుగు మండలం వెలిచాల గ్రామంలో ఈ బృందం, అధికారులు సందర్శించి అక్కడ చెత్త సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను సేకరించడం, గ్రామస్తులు తడి పొడి చెత్తను వేరువేరుగా ఉంచి పారిశుద్ధ్య వాహనానికి అందించడం, సేకరించిన చెత్తతో ఎరువుల తయారీ విధానం తదితర అంశాలను ఈ బృందం అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేను కలిశారు. జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం కోసం తీసుకుంటున్న చర్యలను గురించి బృందం సభ్యులకు కలెక్టర్ వివరించారు. జిల్లాలో మల్టీపర్పస్ వర్కర్లకు, పారిశుద్ధ్య కార్మికులకు అందజేస్తున్న రక్షణ కవచాలు, బీమా సౌకర్యం తదితర విషయాలను గురించి సభ్యులతో చర్చించారు.
రాజస్థాన్ బృందం సభ్యుల్లో స్వచ్ఛభారత్ మిషన్ రాజస్థాన్ డైరెక్టర్ సాలోని కెంకా, గంగానగర్ జెడ్పీ సీఈవో గిరిధర్, బర్మార్ జెడ్పి సీఈవో రవికుమార్, ఎస్ బి ఎం బ్యాంక్ డైరెక్టర్ మురళి లాల్ శర్మ, ఈఈ రాజేష్ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీధర్, రూరల్ వాటర్ సప్లై, పంచాయతీరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించి పలు సూచనలు చేసిన సుడా చైర్మన్

- పారిశుద్ధ్య లోపం లేకుండా చూసుకోవాలని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచన



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ మార్కెట్ రోడ్డు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని, పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు దేవాలయ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ శానిటేషన్ అధికారులకు సూచించారు.శుక్రవారం నుండి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని నరేందర్ రెడ్డి అన్నారు. బ్రహ్మాండంగా, అద్భుతంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. క్యూ లైన్ కోసం బారికేడ్లు ఏర్పాటు చేసుకుంటూ, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నూతనంగా ఫుట్ పాత్ ను నిర్మిస్తున్నామని, అన్ని పనులు శుక్రవారం ఉదయం వరకు పూర్తవుతాయని తెలిపారు.

# మత్స్యకారుల లైసెన్సుల ప్రక్రియ ప్రారంభం

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** రాష్ట్ర మత్స్యశాఖ, తెలంగాణ ఆదేశాల మేరకు 2025--26 సంవత్సరానికి సంబంధించి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రిజర్వాయర్లలో అర్హత కలిగిన మత్స్యకారులకు లైసెన్సులు జారీ చేసే ప్రక్రియను సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభించినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారులు తెలిపారు. జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు నిషేధ కాలం అమలులో ఉండగా, ఈ సమయంలో రిజర్వాయర్లలో విత్తన మత్స్యాల నిక్షేపణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. 2025--26 సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రధాన రిజర్వాయర్లకు లైసెన్సుల లక్ష్యాలను నిర్దేశించగా, ఎగువ మానేరు డ్యాం, నర్మాల వద్ద 900, మధ్యమానేరు జలాశయం, మానువాడ వద్ద 2000, అన్నపూర్ణ (అనంతగిరి) రిజర్వాయర్ వద్ద 500 లైసెన్సులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 3400 లైసెన్సులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం లైసెన్సు పొందిన మత్స్యకారులు తప్పనిసరిగా తమ లైసెన్సులను పునరుద్ధరించుకోవాలని, కొత్త లైసెన్సుల కోసం దరఖాస్తులు జిల్లా మత్స్యశాఖ కార్యాలయం, రాజన్న సిరిసిల్లలోని సహాయ మత్స్య పర్యవేక్షణాధికారి వద్ద సమర్పించాలని సూచించారు. లైసెన్సుల జారీ, వసూలు వివరాలు, పురోగతి నివేదికలను ప్రతి నెల మత్స్య శాఖ, తెలంగాణ, హైదరాబాద్?కు పంపించనున్నట్లు తెలిపారు. లైసెన్సు లేకుండా చేపల వేటకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, లైసెన్సు లేకుండా వేట చేస్తూ ప్రమాదాలు జరిగితే ప్రమాద భీమా వర్తించదని స్పష్టం చేశారు. మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేయడం, రిజర్వాయర్లలో స్థిరమైన మత్స్య సంపదను కాపాడడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హత కలిగిన మత్స్యకారులు లైసెన్సు రుసుము, రెండు పాస్ ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రం మరియు గత సంవత్సరం లైసెన్సుతో దరఖాస్తు చేసుకొని 2025--26 సంవత్సరానికి లైసెన్సు పొందాలని జిల్లా మత్స్యశాఖ సూచించింది.

# భారత గడ్డపై సిపిఐది తిరుగులేని ప్రస్థానం



**- త్యాగాలు, పోరాటాలతో మమేకమైన ఏకైక పార్టీ**
**- మరో వందేళ్లు కూడా ప్రజలతో మమేకం**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**
**- గౌతంపూర్ లో శత వసంత పైలాన్ ఆవిష్కరించిన కూనంనేని**

**చర్చ, చుంచుపల్లి:** భారతగడ్డపై సిపిఐది తిరుగులేని ప్రస్థానం అని, 1925లో దేశ స్వతంత్రాకంటే ముందే ఆవిర్భవించిన సిపిఐ అనేక త్యాగాలు, పోరాటాలతో మమేకమై ఉందని సిపిఐ రాష్ట్రకార్యదర్శి, ఎంఎల? కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలో గల గౌతమ్ పూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతవసంత పైలాన్ను ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పేదలు, కార్మికులు, రైతులు, రైతుకూలీలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే నాటి నుండి నేటి వరకు ఎర్ర జెండా పనిచేస్తోందని చెప్పారు. రానున్న వందేళ్లు కూడా ప్రజలతో మమేకమై సిపిఐ ముందుకు సాగుతుందన్నారు. ఈ నెల 18న ఖమ్మం కేంద్రంగా నిర్వహించిన సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభకు దేశ విదేశాల నుండి కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులుహాజరయ్యారని, కనీ వినీ ఎరుగని రీతిలో సభ జరిగిందని, లక్షలాది మంది హాజరైన ఈ సభ దేశ చరిత్రలోనే సువరా ్ణధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల పని అయి పోయిందని అనేక మంది అవాకులు చెవాకులు పేలుతున్నారని, కమ్యూనిస్టుల సత్తా ఏంటో మొన్నటి సభతో దేశంలో సూడో మేధావులుగా చెప్పుకునే వారికి అర్థమయ్యే ఉంటుందన్నారు. ప్రతీ కమ్యూనిస్టు కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలని, ప్రజలతో మమేకమై ముందుకు సాగిన నాడు ఆ పార్టీని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని, ఆ దిశగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. వట్టికొండ మల్లిఖార్జునరావు అధ్యక్షతన! జరిగిన కార్య( క మంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ము తా ్యల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు మి ర్యా ల రంగయ్య, చలిగంటి శ్రీనివాస్, వా ిరెడ్డి మురళీ, జీ వీరస్వామి, కంచర్ల జమ ల య్య, కందుల భాస్కర్, భూక్య ధ(స్రు, ఎస్కే ఫ యూ ం, జిల్లా సమితి సభ్యులు
కొమారి హన్మ ంత రావు, జక్కుల రాములు, మునిగడప వెంక ేటేశ్వ ర్లు, నేరెళ్ల రమేష్, నాయకులు తోట రా జు, బొర్రా కేశవరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
జనవరి 23, 2026



# పన్ను చెల్లింపుదారులకు గుడ్‌న్యూస్ చెబుతారా.. ఈ 4 అంశాలపై సానుకూలంగా స్పందిస్తారా



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్-2026ను సమర్పించడానికి సిద్ధమవుతున్నారు. ప్రపంచ భౌగోళిక, రాజకీయ అనిశ్చితి, ట్రంప్ సుంకాల పెంపు, చము రు ధరల్లో హెచ్చు తగ్గులు, మారుతున్న రూపాయి-డాలర్ సమీకరణం నేపథ్యంలో ఈ బడ్జెట్ కోసం చాలా మంది ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్-2026ను సమర్పించడానికి సిద్ధమవుతున్నారు. ప్రపంచ భౌగోళిక, రాజకీయ అనిశ్చితి, ట్రంప్ సుంకాల పెంపు, చమురు ధరల్లో హెచ్చు తగ్గులు, మారుతున్న రూపాయి-డాలర్ సమీక రణం నేపథ్యంలో ఈ బడ్జెట్ కోసం చాలా మంది ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా 2026 బడ్జెట్‌పై వేతన జీవులు, పన్ను చెల్లింపుదారులు దృష్టి సారించారు. నిర్మలమ్మ తమకు గుడ్‌న్యూస్ చెబుతారని ఆశపడుతున్నారు. ముఖ్యంగా వారు ఆశిస్తున్న నాలుగు ప్రధాన మార్పులుఏంటంటే.. 1. స్టాం డర్డ్ డిడక్షన్ పెంపుపెరుగుతున్న ద్రవ్యోల్బణం జీవన వ్యయాన్ని, నిత్యావసర ధరలను క్రమ ంగా పెంచుతోంది. ఈ నేపథ్యంలో తమకు మిగిలే నికర ఆదాయం విషయంలో మినహాయింపును పెంచాలని వేతన జీవులు కోరుకుంటున్నారు. పాత పన్ను విధానంలో ఈ పరిమితి రూ.50,000గా, కొత్త పన్ను విధా నంలో రూ.75,000గా ఉంది. ఈ పరిమితిని ఈ బడ్జెట్‌లో రూ.1లక్షకు పెంచాలని ఆశిస్తు న్నారు2. ఎలక్ట్రిక్ వాహనాల కోసం స్పెషల్ ట్యాక్స్‌చాలా మంది ఉద్యోగులు ఎలక్ట్రిక్ కార్లను కొనుగోలు చేయాలనుకుంటున్నారు. పర్యావ రణ హితమైన ఈ చర్యను కంపెనీలు కూడా ప్రోత్సహిస్తున్నాయి. అయితే ప్రస్తుత నిబంధనల ప్రకారం.. కారు ఇంజిన్ సామర్థ్యం ఆధారంగా ట్యాక్స్?ను లెక్కిస్తున్నారు. ఈ బడ్జెట్‌లో దానిని మార్చాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించి ప్రత్యేక మైన, అనుకూలమైన పర్క్విజిట్ వాల్యుయేషన్ నిబంధనలను తీసుకురావాలని కోరుతు న్నారు. 3. కొత్త పన్ను విధానం.. హోమ్‌లోన్ వడ్డీపై మినహాయింపుహోమ్‌లోన్ తీసుకున్న ఉద్యోగులకు వడ్డీపై పన్ను మినహాయింపు లభించే వెసులుబాటు గతంలో ఉండేది. అయితే కొత్త పన్ను విధానంలో దానిని తీసేశారు. ఆ మినహాయింపును మళ్లీ వేతన జీవులకు అందించాలనే డిమాండ్ వస్తోంది. హోమ్‌లోన్‌తో ఇళ్లు కట్టుకుని వాటిల్లో నివసించే వారికి వడ్డీపై మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నారు4. రివైజ్డ్ రిటర్న్ గడువు పొడిగింపుప్రస్తుతం.. సవరించిన లేదా ఆలస్యమైన ఆదాయపు పన్ను రిటర్న్?లను డిసెంబర్ 31 వరకు మాత్రమే దాఖలు చేయ ంవచ్చు. విదేశీ ఆదాయం, విదేశీ పెట్టుబడులు ఉన్న వ్యక్తులకు ఈ తుది గడువు సవాలుగా మారుతోంది. ఈ తుది గడువును పెంచితే పన్ను చెల్లింపుదారులు తమ ఆదా యాన్ని కచ్చితంగా రిపోర్ట్ చేయడానికి వీలుంటుందనే సూచనలు వస్తున్నాయి.

# కాంగ్రెస్ జెండా పట్టని వ్యక్తికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎలా

- ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమాధానం చెప్పాలి
- సీనియర్ కాంగ్రెస్ నేత దుర్గం గోపాల్ ఎద్దేవ

**చర్చ బెల్లంపల్లి:** ఏనాడు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టని రత్నం లక్ష్మికి బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం అప్రజాస్వామికమని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దుర్గం గోపాల్ తీవ్రంగా విమర్శించారు. గురువారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్?లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమాల్లో పాల్గొని లాఠీ దెబ్బలు తిని, పోలీస్ కేసులు ఎదుర్కొన్న సీనియర్ నాయకులను పక్కన పెట్టి, కాసిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ తల్లి రత్నం లక్ష్మికి ఒకే ఇంట్లో రెండు పదవులు ఎలా ఇచ్చారని ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లాలో ఖాళీగా ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని కూడా రత్నం ప్రదీప్ తండ్రికి ఇవ్వాలని ఎమ్మెల్యేకు సూచించడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చుట్టూ ఉన్న కొంతమంది కుహనా నాయకుల మాటలు నమ్మి ఈ పదవిని రూ.25 లక్షలకు రత్నం ప్రదీప్ కొనుగోలు చేశారనే ఆరోపణలు చేశారు.బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఆశించిన సీనియర్ నాయకులు చిలుముల శంకర్, ముడిమడుగుల మహేందర్, మాజీ ఎంపీటీసీ




దుర్గం లక్ష్మి, జుమ్మిడి బానయ్య, జమ్మికుంట విజయ్ కుమార్, పోచంపల్లి హరీష్ వంటి వారు ఎమ్మెల్యేకు కనబడలేదా అని ఆయన ప్రశ్నించారు.రత్నం లక్ష్మికి ఇచ్చిన పదవిని వెంటనే రద్దు చేసి, ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం , ఎమ్మెల్యే గడ్డం వినోద్ పునఃపరిశీలించాలని, పార్టీ కోసం కష్టపడ్డ అర్హులైన సీనియర్ నాయకుల్లో ఎవరికైనా ఈ పదవిని ఇవ్వాలని దుర్గం గోపాల్ డిమాండ్ చేశారు.పార్టీ కోసం పనిచేసిన వారిని విస్మరించి ఇలాగే కొనసాగితే, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి 30 ఏళ్లు వెనక్కి పోతుందని ఆయన హెచ్చరించారు.కాసిపేట మం డలంలో డీఎంఎఫ్టీ నిధులు రూ.10 కోట్లతో చేపట్టిన పనుల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఐదు నుంచి పది శాతం వరకు కమీషన్లు తీసుకుంటూ ఆర్థికంగా బలపడ్డారని ఆరో పించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ నియోజకవర్గంలో దళితులను డబ్బు ఉన్నవారు, లేనివారు అంటూ మూడు వర్గాలుగా విభజించారని గోపాల్ విమర్శించారు.ఎలాంటి పని చేయని రత్నం ప్రదీప్‌కు కారు, లక్షల రూపాయలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ రూ.3 కోట్లు ఖర్చు చేయాలని ఇచ్చారని, అందులో రూ.1.50 కోట్లు మాత్రమే ఖర్చుచేసి మిగిలిన మొత్తాన్ని దారి మళ్లించారని ఆరోపించారు. 22 మంది సర్పంచ్‌లలో కేవలం 10 మంది మాత్రమే ఆయన మద్దతుతో గెలిచారని, మిగిలినవారు స్వంత ఇమేజ్‌తో గెలిచారని స్పష్టం చేశారు. కాశీపేట గ్రామపంచాయతీలో భూక్యనీల స్వంత ఖర్చులతో గెలిచారని, ప్రదీప్ నివసించే ప్రాంతంలో 12 వార్డుల్లో కేవలం 4 వార్డుల్లో మాత్రమే గెలుపొందారని, రెండు వార్డుల్లో అభ్యర్థులే నిలబెట్టలేదని పేర్కొన్నారు. ఇంత రాజకీయ చతురత ఏముందని ఆయన తల్లికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చారో స్పష్టం చేయాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ అంశంపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డికి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించినా ఫోన్ అందుబాటులోకి రాలేదని, మంత్రి వెంట ఉంటే ఫోన్లకు స్పందించనని వాట్సాప్‌లో సందేశం పెట్టారని తెలిపారు. ఈ విషయాన్ని పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి, ముఖ్య మంత్రి, జిల్లా మంత్రికి వ్యక్తిగతంగా ఫిర్యాదు చేస్తామని దుర్గం గోపాల్ వెల్లడించారు.

# వసంత పంచమి వేడుకలకు ముస్తాబైన మహాశక్తి ఆలయం

- చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగు బంగారంగా మారిన "శ్రీ మహా సరస్వతి" అమ్మవారు.
- భక్తుల పాలిట మరో బాసర క్షేత్రంలా మారిన శ్రీ మహాశక్తి ఆలయం
- వసంత పంచమి పూజ వేడుకల్లో పాల్గొననున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ లోని మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం శుక్రవారం రోజున జరిగే వసంత పంచమి వేడుకల కోసం సర్వాంగ సుందరంగా ముస్తా బయింది.జగద్గురు శంకరాచార్య, హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులవిద్యారణ్య భారతి స్వామివారి దివ్య ఆశీస్సులతో వసంత పంచమి మహోత్సవ పూజా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పా టు చేశారు. దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, రకర కాలపూల అలంకరణతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. వసంత పంచమి సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో ఉదయం 4 గం.లకు శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహా



లక్ష్మీ, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు అభిషేకం, ఉదయం 7:30 నిమి.లకు శ్రీ మహాసరస్వతి దేవి పూజ, అభిషేకం (ఉత్సవ మూర్తికి), కుంకుమార్చన, విద్యార్థులచే సామూహిక పుస్తక పూజలు జరుగనున్నాయి.జ్ఞానాన్ని ప్రసాదించే వేద మాత, తన చల్లని చూపులతో ఆశీర్వదించే శక్తి స్వరూపిణి, అక్షరానికి ఆది దేవత, ప్రణవ స్వరూపిణి శ్రీ మహాశక్తి శ్రీ మహా సరస్వతి అమ్మవారు. చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగు బంగారంగా ఇక్కడి "శ్రీ మహా సరస్వతి" అమ్మవారు నిలిచారు. ప్రతి ఏటా వసంత పంచమి రోజున వేలాదిగా తరలివచ్చే భక్తులతో రాకతో మరో బాసర క్షేత్రంలా శ్రీ మహాశక్తి ఆలయం మారింది. ముఖ్యంగా వసంత పంచమి రోజున దేవాలయంలోని శ్రీ మహాశక్తి అమ్మవారిని పూజించిన వారికి, జ్ఞానం, వివేకం, వాక్చాతుర్యం, సృజనాత్మక శక్తి ,మేదో సామర్థ్యం పెరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.. అందుకే ఇక్కడి చిన్నారుల అక్షరాభ్యాసానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ప్రతి ఏటా వసంత పంచమి సందర్భంగా ఎంతోమంది చిన్నారుల అక్షరాభ్యాసానికి రాష్ట్రం నలుమూల నుండి ఇక్కడి శ్రీ మహాశక్తి దేవాలయానికి భక్తులు తరలివస్తున్నారు. శుక్రవారం రోజున జరిగే వసంత పంచమి మహోత్సవ వేడుకల, పూజా కార్యక్రమాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దంపతులు పాల్గొననున్నారు. సమస్త హిందూ బంధువులందరూ వసంత పంచమి పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని దేవాలయ నిర్వాహకులు కోరారు.

# పది గ్రాములకు రూ. 2,290కి పైగా తగ్గిన బంగారం ధర



బుధవారం ఉవ్వెత్తున పెరిగిన బంగారం ధరలు ఇవాళ తగ్గుముఖం పట్టాయి. యూరోపియన్ దేశాలపై డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపులతో నిన్న ధరలు నింగిని తాకాయి. తాజాగా ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో ఇవాళ పసిడి ధరలు భారీగా దిగొచ్చాయి.

పది గ్రాములకు రూ. 2,290కి పైగా తగ్గిన బంగారం ధరఉవ్వెత్తున పెరిగిన బంగారం ధరలు ఇవాళ(జనవరి 22, 2026) తగ్గుముఖం పట్టాయి. నిన్న ఒక్క రోజే 100 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.50 వేలకు పైగా పెరిగింది. యూరోపియన్ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపులతో నిన్న ధరలు నింగిని తాకాయి. అయితే.. తాజాగా ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ట్రంప్ ప్రకటిం చడంతో ఇవాళ పసిడి ధరలు నేలచూపులు చూస్తున్నాయి.ఇక.. గురువారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే.. 24 క్యారట్ల గ్రాము బంగారం ధరపై రూ.229 తగ్గి రూ.15,431 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారంపై రూ.210 తగ్గి రూ.14,145 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము పసిడి రూ.172 తగ్గి రూ.11,573 వద్ద ట్రేడ్ అవుతోంది.

100 గ్రాముల 24 క్యారెట్ల పుత్తడి ధరపై రూ.22,900 తగ్గి రూ.15,43,100 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ. 21,000 తగ్గి రూ. 14,14,500 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు ధర రూ.17,200 తగ్గి రూ.11,57,300 వద్ద ట్రేడ్ అవుతోంది.ఇవాళ హైదరాబాద్, విజయవాడ, ముంబై, బెంగళూరు వంటి చాలా నగరాల్లో బంగారం ధరలు సమానంగా ఉన్నాయి.

10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,290 తగ్గి రూ.1,54,310 దగ్గర ట్రేడ్ అవుతోంది.10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,100 తగ్గి రూ.1,41,450 పలుకుతోంది10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,720 తగ్గి రూ.1,15,730 గా నమోదైంది.

చెన్నై:10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,54,91010 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,42,000

10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,18,500ఢిల్లీ:10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,54,460

10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,41,60010 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,15,880

విశాఖపట్నం:10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,290 తగ్గి రూ.1,54,31010 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,100 తగ్గి రూ.1,41,45010 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,720 తగ్గి రూ.1,1 5,730బెంగళూరు:10 గ్రాముల 24 క్యారట్ల బం గారం ధర రూ.2,290 తగ్గి రూ.1, 54,31010 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,100 తగ్గి రూ.1,41,45010 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,720 తగ్గి రూ.1,15,730

గమనిక: ఈ కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందిం చబడు తుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

# బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

- ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి
- సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల్లో నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, ఆర్టీసీ, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో జిల్లా రోడ్డు భద్రత కమిటీ, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గత రోడ్డు భద్రతా కమిటీ సమా వేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటని రవా ణా, పోలీస్, రోడ్ల భవనాలు, మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట ్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్




కార్పొరేషన్, పోలీస్, రోడ్లు భవనాలు, రవాణా అధికారులు రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లో చర్చించిన అంశాలపై, ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ కరీంనగర్- జగిత్యాల రోడ్డుకు ఇరువైపులా ఆరు అడుగుల మేర చదును చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని పలు చోట్ల స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక సైన్ బోర్డులు, లైటింగ్ తదితర ఏర్పాట్లు అవసరం ఉన్నాయని, తాము సూచించిన ప్రదేశాల్లో వీటిని ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను, అక్కడ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన విధంగా నగరంలో అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, సోలార్ లింకింగ్ సిస్టం వంటివి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ మాట్లాడుతూ జాతీయ రహదారి 563లో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ పురుషోత్తం, ఆర్టీసీ డిఎం సునంద, ఏసీపీ వెంకటస్వామి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 'గాంధీ'లో యువతికి అరుదైన శస్త్ర చికిత్స

నగరంలోని గాంధీ ఆసుపత్రిలో యువతికి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. ఆసిఫాబాద్?కు చెందిన పల్లవి అనే యువతి జన్యుపరమైన వ్యాధితో పాటు తీవ్రమైన గుండెపోటు, శ్వాస సమస్యలతో బాధపడుతోంది. అయితే.. ఆమెకు వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణాన్ని కాపాడారు. 'గాంధీ'లో యువతికి అరుదైన శస్త్ర చికిత్స- జన్యుపరమైన సమస్యలతోపాటు గుండెలో రంధ్రంహైదరాబాద్: జన్యుపరమైన ఈసీ సింద్రోమ్ వ్యాధి, ఊబకాయం, టైప్ 1 మధుమేహం, మేధో వైకల్యంతోపాటు గుండె సమస్య ఉన్న యువతికి గాంధీ ఆస్పత్రి వైద్యులుఅరుదైన శస్త్ర చికిత్స చేసిప్రాణాలు కాపాడారు. ఆసిఫాబాద్?కు చెందిన పల్లవి (25) యువతి జన్యుపరమైన వ్యాధితో పాటు తీవ్రమైన గుండెపోటు, శ్వాస సమస్యలతో బాధపడుతోంది. పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్నా ఫలితం లేకపోవడంతో ఆమెను గాంధీ ఆస్పత్రికి తీసుకొచ్చారు.పరీక్షలు నిర్వహించిఆమెకు బార్లెట్ బీడిల్ సింద్రోమ్ అనే అరుదైన జన్యు వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. మానవ జన్యువుల్లో కొన్నింటిలో వచ్చే మార్పుల కారణంగా ఈ వ్యాధి సంభవిస్తుందని, ఈ ఆటోసోమల్ రిసెసివ్ రుగ్మతగా గుర్తించే ఈ వ్యాధి శరీరంలోని అన్ని అవయవాలను, వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది. ఇంకా ఆమెకు అదనపు వేళ్లు, దృష్టిలోపం, ఊబకాయం, టైప్ 1 మధుమేహం, మూత్రపిండాల్లో అసాధారణతలు ఉన్నాయని వైద్యులు గుర్తించారు.దీనికి తోడు




ఆమె గుండెలో రంధ్రం, గుండె మెట్రల్ వాల్వ్ ముందు భాగంలో చీలిక ఉన్నట్లు గాంధీ ఆస్పత్రి గుండె, ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స విభాగాధిపతి రవీంద్ర తెలిపారు. ఎంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సను డాక్టర్ రవీంద్ర ఆధ్వర్యంలో వైద్యులు త్రిభువన్?, హర్షిత, రాజశేఖర్?, సుచరిత, సాయి, ప్రసన్న, రవి శ్రీనివాస్, ప్రశాంత్, రాజ్ కుమార్, ఆర్ఎంఓ శేషాద్రి, కళ్యాణ్? చక్రవర్తి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వైద్య బృందాన్ని గాంధీ సూపరింటెండెంట్ వాణి అభినందించారు.

# గిరిజన జాతర ..మేడారం !



కొయ్య సెక్కితె బొమ్మరా..కొలిచి మొక్కితె అమ్మరా..! అంటూ కవి అందెశ్రీ పాడిన పాట ఎంతో అద్భుత మైనది. అందులో ఆధ్మాత్మిక తత్వ చింతనను బాగా వెలవరించారు. భారతదేశ పురాణెళితిహాసాల్లో విగ్రహాలు, దేవుళ్లు, పూజలు కూడా అంతా నమ్మకం, విశ్వాసం, భక్తిపైనే ఆధారపడి ఉన్నాయి. అందుకే చెట్టు, పుట్టా, గాలీ,నీరు, రాయిూరప్పా అన్నీ మనకు దైవాలే. మనకు మేలుచేస్తున్న ప్రకృతిని దైవంగా కొలవడం ఒక్క భారతీయ సంస్కృతిలోనే చూస్తున్నాం. నమ్మకంతో పూజించడం మన ఆచారం. అది దేవత కావచ్చు..మైసమ్మ, మారెమ్మ ఇలా ఏ రూపంలో అయినా గ్రామదేవతనలు కొలవడం ఆచారంగా వస్తోంది. అలాంటి ఓ అద్భుతమైన ఆచారంతో కోట్లాదిమంది ఆరాధ్యదైవాలుగా వెలిసిన వారే సమ్మక్క–సారలమ్మలు. సామాన్యమైన గిరిజన కుటుంబానికి చెందిన వీరు అసామాన్యంగా భక్తులు మనస్సులో నిలిచిపోయారు. కేవలం గిరిజనుల నమ్మకం ఇప్పుడు సమస్త జనజాతికి నమ్మకంగా, ఆరాధ్యంగా ఆ దేవతలు వెలిశారు. రెండేళ్లకోమారు జరిగే మేడారాం గిరిజన జాతర చూస్తే..ఆ అమ్మలు జనహృదయంలో ఎంతగా గూడుకట్టుకున్నారో చెప్పలేం. ఇదంతా అమ్మల మీద ఉన్న గౌరవం కావచ్చు..నమ్మకం కావచ్చు.. విశ్వాసం కావచ్చు...కొలిచి మొక్కిన వారికి కొండంత వేల్పులుగా వారు నిలిచి పోయారు. గుడిలేదు.. గంటలు లేవు... కట్టుబాట్లు లేవు..పూజలు, ఆరాధనలు,,హారతులు వంటివి ఏవీ లేకుండా నేరుగా అమ్మలను తలచుకుని మొకకకుని రావడం అన్న ఆధ్యాతిక జాతర బహుశా ప్రపంచంలో ఎక్కడా కానరాదు. ప్రపంచం లోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క–సారక్క జాతర ప్రారంభం కాబోతున్నది. ప్రారంభానికి ముందే వేలాదిగా భక్తులు తరలివచ్చి గద్దెల వద్ద మొక్కులు తీర్చుకుంటున్నారు. మేడారం అంటే గొప్ప జాతర .. రెండేళ్ల కొకసారి వన దేవతలు భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదిస్తారు. ఇది కేవలం జాతర మాత్రమే కాదు.. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధికెక్కింది. జాతర వచ్చిందంటే తెలుగు రాష్ట్రాలతో పాటు.. భారతదేశం.. ప్రపంచవ్యాప్తంగా భక్తులు మేడారంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుంటారు. కుంభమేళా తర్వాత కోట్ల సంఖ్యలో భక్తులను ఆకర్షించే అతిపెద్ద ఉత్సవంగా నిలిచింది. నాలుగు రోజుల జాతరలో పాల్గొనేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఈ ఏడాది గద్దెలను అభివృద్ధి చేశారు. జాతరకు నెల ముందు నుంచే లక్షలాది మంది మేడారానికి పోటెత్తారు. నిజానికి వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ తల్లి–కూతుర్లు... తెలంగాణ ప్రాంతాన్ని కాకతీయ రాజులు సుమారు 700 సంవత్సరాలు పరిపాలించారు. సమ్మక్క సారలమ్మలు జగిత్యాల జిల్లా ప్రాంతానికి చెందిన గిరిజన జాతికి చెందినవారు. గిరిజనుల దొర మేడరాజు అడవిలో వేటాడుతుండగా.. ఒక పుట్టపై పులులు, సింహాలు కాపలాగా ఉన్న పసిపాప సమ్మక్కను చూసి.. ఆ పాపను తీసుకెళ్లి పెంచుకున్నాడని చరిత్ర ద్వారా తెలుస్తుంది. అప్పటి వరకు కరువు.. కాటకాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు... సమ్మక్క రాకతో సమస్యలు తగ్గిపోయాయి. అంతేకాదు.. ఎలాంటి జబ్బునైనా ఆమె చేతి పసరుతో రోగాలు నయమయ్యా యని చెబుతుంటారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత సమ్మక్కను మేడారం పాలకుడు.... గిరిజన దొర...తన మేనల్లుడు అయిన పగిడిద్ద రాజుకు ఇచ్చి వివాహం చేశారు. వీరి దాంపత్య జీవనంలో సారలమ్మ, నాగులమ్మ అనే ఇద్దరు కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు కలిగారు. మేడరాజు పొలవాస ప్రాంతానికి కోయ రాజు కాగా... పగిడిద్ద రాజు మేడారాన్ని పాలించాడని చరిత్ర చెబుతోంది. కాకతీయ సామ్రాజ్యం విస్తరణలో భాగంగా, కాకతీయ మొదటి ప్రభువు మేడరాజు పాలించిన ప్రాంతాన్ని ఆక్రమించేందుకు దండెత్తాడు. ఈ దాడిని తట్టుకోలేక మేడరాజు తన కుమార్తె సమ్మక్క



దగ్గర మేడారంలో ఆశ్రయం పొందుతాడు. పగిడిద్ద రాజు కాకతీయుల సామంతుడిగా ఉంటూ, వారికి ప్రతి నెలా కప్పం కట్టేవాడు. మూడు సంవత్సరాలుగా ఏర్పడిన కరువుల వల్ల కప్పం కట్టలేకపోవడం... మేడరాజుకు ఆశ్రయం ఇవ్వడం వంటి కారణాలతో కాకతీయులు ఆగ్రహించి మేడారంపై దండెత్తారు. కాకతీయ సైన్యాన్ని ఎదుర్కొనేంత బలం లేకపోయినా.. పగిడిద్ద రాజు, సమ్మక్క, సారక్క, వారి పిల్లలు సారలమ్మ, నాగులమ్మ, జంపన్నతో సహా కోయ ప్రజలంతా యుద్దానికి సిద్ధమయ్యారు. బలమైన ఆయుధాలు, గుర్రాలు, ఏనుగులతో వచ్చిన కాకతీయ సైన్యంతో వందల సంఖ్యలో ఉన్న కోయ ప్రజలు బాణాలు, మొండి కత్తులతో భీకరంగా పోరాడారు. ఈ యుద్ధంలో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ వీరమరణం పొందారు. కుటుంబ సభ్యుల మరణాలను చూసిన జంపన్న.. అవమానాన్ని భరించలేక పక్కనే ఉన్న సంపెంగ వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ వాగును జంపన్న వాగుగా పిలుస్తున్నారు. తన కుటుంబ సభ్యులందరూ మరణించారని తెలిసిన సమ్మక్క, ఏమాత్రం వెనుకాడకుండా కాళీమాతలా విజృంభించి శత్రువులను ఎదుర్కొంది. అయితే, వెనుక నుంచి ఒక సైనికుడు దొంగచాటున పొడిచి సమ్మక్కను తీవ్రంగా గాయపరిచాడు. రక్తం కారుతుండగానే ఆమె చిలుకల గుట్ట వైపు వెళ్లి, నెమలినార చెట్టు కింద ఉన్న పుట్ట దగ్గర కుంకుమ భరిణెగా మారి అదృశ్యమైందని చెబుతుంటారు. సమ్మక్క అదృశ్యమైన తర్వాత, గిరిజన ప్రజలకు ఆకాశం నుంచి కొన్ని మాటలు వినిపించాయి. 'ఈ గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరూ వీరుడిలా రాజ్యాన్ని పాలించాలని, ఇక్కడ రెండు గద్దెలు కట్టి రెండేళ్లకొకసారి ఉత్సవం జరిపిస్తే వారి కోరికలు నెరవేరుస్తాను' అని ఆ మాటల సారాంశం. ఈ మాటలను అమ్మ ఆదేశంగా భావించిన గిరిజనులు.. అప్పటి నుంచి అమ్మలకు జాతర నిర్వహిస్తున్నారు. ప్రతి రెండేళ్లకోసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంలో ఈ మహా జాతర జరుగుతుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరలో అనేక సంప్రదాయాలు పాటిస్తారు. మొదటిరోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకొస్తారు. రెండవ రోజు చిలుకల గుట్టలోని కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ఈ దేవతలను గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగిపోతారు. మూడవ రోజు అమ్మవార్లు సమ్మక్క, సారక్క ఇద్దరూ గద్దెలపై కొలువుతీరి భక్తులకు దర్శనమిస్తారు. నాలుగవ రోజు సాయంత్రం వారికి ఆవాహన పలికి తిరిగి వనప్రవేశం చేయిస్తారు. దీంతో మేడారం జాతర ముగుస్తుంది. ఈ పూజలను వంశపారంపర్యంగా గిరిజన పూజారులే నిర్వహిస్తారు. అమ్మవార్లకు బంగారంగా బెల్లాన్ని సమర్పించు కోవడం ఇక్కడి ప్రత్యేక ఆచారం.

## భోజ్‌శాలపై సుప్రీం కీలక ఆదేశాలు

### ఇరు మతస్థుల పూజలు, ప్రార్థనలకు అనుమతి



భోపాల్,జనవరి22: మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల ఆలయం–కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ వద్ద ప్రార్థనల విషయంలో సుప్రీంకోర్టు గురువారం కీలక ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో శుక్రవారం హిందూ, ముస్లింలు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. వసంత పంచమి సందర్భంగా సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ హిందూ మతస్థులు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు చేసుకోవచ్చని అత్యున్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. నమాజ్ చేసుకునేందుకు వచ్చే ముస్లిం కమ్యూనిటీ వ్యక్తుల జాబితాను జిల్లా యంత్రాంగానికి అందజేయాల్సి ఉంటుందని సీజేఐ సూర్య కాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్యా బాగ్చి, విపుల్ ఎం పాంచోలితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఇరువర్గాల వారు పరస్పరం గౌరవించుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని సూచించింది. భోజ్‌శాల 11వ శతాబ్దం నాటి కట్టడమని, సరస్వతీ దేవి ఆలయమని హిందువుల వాదనగా ఉంది. ముస్లింలు దీనిని కమల్ మౌలా మసీదుగా పిలుస్తుంటారు. 2003లో ఇందుకు సంబంధించి ఏఎస్ఐ ఆదేశాలు ఇచ్చింది. శుక్రవారం నమాజ్‌లు మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ చేసుకోవచ్చని, హిందువులు వసంత పంచమి పూజలు నిర్వహించుకోవచ్చని, ప్రతి మంగళవారం వారికి అనుమతి ఉంటుందని సుప్రీం ఆదేశాల్లో పేర్కొంది. అయితే.. వసంత పంచమి శుక్రవారం నాడు వస్తే ఎలాంటి ఏర్పాట్లు చేయాలనేది అందులో పేర్కొనలేదు. ఈసారి జనవరి 23న వసంత పంచమి, శుక్రవారం కలిసి రావడంతో ఇరువర్గాలు తమ మతపరమైన ప్రార్థనలు నిర్వహించు కునేందుకు అనుమతించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరాయి.

## చదువులతల్లి సరస్వతి పుట్టిన రోజు

### వసంత పంచమి పుణ్యతిథి శుభప్రదం

### అక్షరాభ్యాసాలకు ప్రత్యేకం

బాసర,జనవరి22

మాఘ మాసం అంటేనే పర్వదినాలను మోసుకొచ్చేది. ఈ మాసంలో వచ్చే వసంత పంచమితో ఈ పర్వదినాలు ప్రారంభమవుతాయి. ఈ వసంత పంచమిని శ్రీపంచమి అని కూడా అంటారు. ఈ ఏడాది జనవరి 23న శుక్రవారం వసంత పంచమి వచ్చింది. సాక్షాత్తూ చదువుల తల్లి సరస్వతీ దేవి ఈ రోజే జన్మించిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ దేవాలయాలు.. బాసర, వర్గిల్, విజయవాడలోని కనక దుర్గమ్మ దేవాలయాలకు భక్తులు పోటెత్తనున్నారు. ఈ రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే.. వారికి విద్యాబుద్ధులు వికసించి.. భవిషత్తులో ఉన్నత స్థానాలకు చేరతారని నమ్మిక. అందుకే ఈ రోజు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతారు. ఈ ఏడాది పంచమి తిథి జనవరి 23 శుక్రవారం తెల్లవారుజామున 2.28 గంటలకు ప్రారంభమవుతుంది. మర్నాడు అనగా.. శనివారం తెల్లవారుజామున 1.46 గంటలకు ముగుస్తుంది. సూర్యోదయం తిథిని ప్రామాణికంగా తీసుకుంటారు కనుక.. జనవరి 23న వసంత పంచమి జరుపుకోవాలని పండితులు స్పష్టం చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 7:15 నుంచి మధ్యాహ్నం 12:33 గంటలలోపు సరస్వతీ పూజకు మంచి సమయమని భక్తులకు సూచిస్తున్నారు. పురాణాల ప్రకారం.. బ్రహ్మదేవుడు యావత్ సృష్టికి వాక్కును అందించడానికి సరస్వతీ దేవిని ఈ రోజే.. వసంత పంచమి వేళ సృష్టించారని చెబుతారు. అందుకే ఈ మాఘ శుద్ధ పంచమి సరస్వతీ దేవి జన్మదినంగా



పరిగణిస్తారు. విద్యార్థినీ విద్యార్థులతోపాటు సంగీత, సాహిత్య కళాకారులకు ఈ శ్రీ పంచమి గొప్ప పర్వదినమని అభివర్ణిస్తారు. ఆ క్రమంలోనే తమ చిన్నారులతో అమ్మవారి దేవాలయాలకు తల్లిదండ్రులు తరలివెళ్తారు. ఈ వసంత పంచమి వేళ జరిపే పూజల్లో పసుపు వర్ణానికి అధిక ప్రాధాన్యమిస్తారు. పసుపు రంగు.. వసంతకాలం రాకకు సంకేతంగా భావిస్తారు. అలాగే మనలోని జ్ఞానానికి పసుపు వర్ణం సంకేతం. అందుకే ఈ రోజు సరస్వతీ దేవిని దర్శించుకునే భక్తులంతా పసుపు రంగు దుస్తులు ధరిస్తారు. అంతేకాకుండా ఈ రోజు పలు శుభకార్యాలకు అనుకూలమైన తిథి అని పండితులు వివరిస్తారు. అమ్మవారికి.. పసుపు రంగులో ఉండే కేసరి, పులిహోర, పసుపు రంగు తీపి పదార్థాలను నైవేద్యంగా నివేదిస్తారు. వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఎంతో శుభప్రదం. అందుకే తెలంగాణలోని నిర్మల్ జిల్లాలోని బాసర క్షేత్రంలో ఈ వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం కోసం వేలాదిగా భక్తులు తరలి వస్తారు. ఈరోజు కేవలం అక్షరాభ్యాసాలకు మాత్రమే కాదు.. కొత్త పని ప్రారంభాలకు, వ్యాపారం ప్రారంభానికి, పిల్లలకు పుట్టి వెంట్రుకలు తీయడానికి, అన్నప్రాసన చేయడానికి, నూతన గృహప్రవేశాలు వంటి అనేక శుభకార్యాలకు అత్యంత అనుకూలమైన తిథిగా పండితులు చెబుతారు. ఈరోజున సరస్వతి గుడికి వెళ్లి అమ్మవారికి పూజలు చేయడం, ఇంట్లో సరస్వతీ దేవి పూజ చేయడం, సరస్వతి మంత్రాలు చదవడం, చదువుకునే పిల్లలు మనసులో కోరికలను అమ్మవారికి చెప్పుకోవడం వల్ల సరస్వతీ దేవి అనుగ్రహం కలుగుతుందని విశ్వాసం. అంతే కాకుండా ఈ వసంత పంచమి రోజు ఎవరైతే సరస్వతి దేవికి పూజ చేస్తారు వారికి అమ్మవారి ఆశీస్సులతో పాటు ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపకశక్తి పెరిగి చదువులపై మనసు లగ్నం చేయగలుగుతారని మన పురాణాల్లో చెప్పబడింది. అంతేకాకుండా ఈరోజు చేసే దానాలకు

కూడా విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అందుకే ఈ వసంత పంచమి రోజు విద్యార్థులు పెన్నులు, బలపాలు, పుస్తకాలు, పెన్సిళ్లు వంటివి తోటి విద్యార్థులకు దానం చేస్తారు. వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం అత్యంత శుభప్రదమని పండితులు చెబుతున్నారు. ఈ రోజున చదువు ప్రారంభిస్తే పిల్లలు విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని పండితులు చెబుతున్నారు. పురాణాల ప్రకారం వసంత పంచమి అనేది జ్ఞాన దేవత సరస్వతి దేవి పుట్టిన రోజు కావడంతో పాటు వసంత రుతువు కూడా ప్రారంభమవుతుంది. అక్షరాభ్యాసానికి ముహూర్తంతో సంబంధం లేకుండా చూడకుండా అక్షరాభ్యాసాలు చేస్తారు. ఆరోజు సరస్వతి దేవి చదువుల తల్లి పుట్టిన రోజు కాబట్టి సరస్వతీ దేవి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పుస్తకాలు, పెన్నులు, బలపాలు వంటి విద్యాసంబంధిత వస్తువులను దానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తి...వీటి స్వరూపమే సరస్వతీదేవి. అమ్మ అనుగ్రహం ఉంటే సద్బుద్ధిని పొందుతారు..

## ఐదేళ్ల విధ్వంసానికి జగన్‌కు క్రెడిట్ ఇవ్వాల్సిందే

### జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి గొట్టిపాటి




అమరావతి,జనవరి22

అధికారంలో ఉన్న ఐదేళ్లలో జగన్ ఏం చేశారని క్రెడిట్ ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడంలోనే నీకు క్రెడిట్. అంటూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిపై గొట్టిపాటి రవికుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. క్యారెక్టర్ లేని జగన్ క్రెడిట్ గురించి మాట్లాడుతున్నా రన్నారు. ఆయనకు ఇవ్వాల్సిన క్రెడిట్ ఏమిటో ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ప్రస్తావించారు. విద్యుత్ శాఖను సర్వనాశనం చేసినందుకు జగన్ రెడ్డికి కచ్చితంగా క్రెడిట్ ఇవ్వాల్సిందే' అని వ్యంగాస్త్రాలు సంధించారు. రూ.30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసినందుకు జగన్‌కు క్రెడిట్ ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచినందుకు.. పీపీఏలను రద్దు చేసినందుకు కచ్చితంగా మరో క్రెడిట్ ఇవ్వాలంటూ విమర్శలు గుప్పించారు. మళ్లీ ఏ మోహం పెట్టుకుని.. 'జగనే ఉండి ఉంటే...' అని మాట్లాడుతున్నావంటూ మాజీ సీఎంపై మండిపడ్డారు. జగన్ ఉండి ఉంటే ఆంధ్రప్రదేశ్ అప్పుల కుప్పగా మారేదని, విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యేదని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు గొట్టిపాటి. రాష్ట్రాన్ని చోరీ చేసిన జగన్.. క్రెడిట్ చోరీ గురించి మాట్లాడితే జనం నవ్వుతున్నారంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి.

## ఆర్ యూ డెడ్?


### ఒంటరితనానికి మందు ఈ చైనీస్ యాప్!

**చైనాలో పెరుగుతున్న ఒంటరితనాన్ని ఎదుర్కొనేందుకు కొత్త యాప్**




చైనాలో పెరిగిపోతున్న ఒంటరితనం, సామాజిక ఏకాంతాన్ని ఎదుర్కొనేందుకు ఓ వినూత్న యాప్ అందుబాటులోకి వచ్చింది. తగ్గుతున్న వివాహాలు, జననాల రేటు నేపథ్యంలో ఒంటరిగా జీవించే వారి సంఖ్య పెరుగుతుండటంతో, వారి భద్రతను లక్ష్యంగా చేసుకుని 'ఆర్ యూ డెడ్?' పేరుతో ఈ యాప్‌ను రూపొందించారు. మూన్‌స్కేప్ టెక్నాలజీస్ అనే సంస్థ అభివృద్ధి చేసిన ఈ యాప్‌ను 'ఒంటరిగా నివసించే వారి కోసం రూపొందించిన తేలికపాటి భద్రతా సాధనం' అని అభివర్ణించవచ్చు. ఈ యాప్‌లో యూజర్లు ప్రతిరోజూ ఓ పెద్ద ఆకుపచ్చ బటన్‌ను నొక్కి 'చెక్–ఇన్' చేయాల్సి ఉంటుంది. ఒకవేళ వరుసగా రెండు రోజులు చెక్–ఇన్ చేయడంలో విఫలమైతే, వారు ముందుగా నమోదు చేసుకున్న అత్యవసర కాంటాక్ట్‌కు ఆటోమేటిక్‌గా ఒక అలర్ట్ వెళుతుంది. గార్డియన్ కథనం ప్రకారం, చైనాలో 20, 30 ఏళ్ల వయసులో ఉన్న యువత ఎక్కువగా ఒంటరి జీవితాన్ని గడుపుతున్నారు. 2024లో దేశంలో కేవలం 61 లక్షల జంటలు మాత్రమే వివాహం చేసుకోగా, 26 లక్షల జంటలు విడాకులకు దరఖాస్తు చేసుకున్నాయి. మరోవైపు, జననాల రేటు గణనీయంగా పడిపోవడంతో దేశం జనాభా సవాళ్లను ఎదుర్కొంటోంది. 2030 నాటికి చైనాలో ఒంటరిగా నివసించే వారి గృహాలు 20 కోట్లకు చేరవచ్చని ప్రభుత్వ మీడియా అంచనా వేస్తోంది.

ఈ నేపథ్యంలో, ఒంటరిగా చనిపోతామేమోనన్న ఆందోళనను ఈ యాప్ కొంతవరకు తగ్గిస్తోందని



యూజర్లు అభిప్రాయపడుతున్నారు. దేశంలో '9–9–6' (ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు, వారానికి ఆరు రోజులు) పని సంస్కృతి కూడా ఒత్తిడి, సామాజిక ఒంటరితనానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ యాప్ ప్రజలను ఇతరులతో కనెక్ట్ చేయడానికి సహాయపడుతుందని మానసిక ఆరోగ్య నిపుణులు కూడా చెబుతున్నారు. "ఒంటరిగా జీవించడం అనేది ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ధోరణి. వారి భద్రతా సమస్యలపై ప్రపంచం దృష్టి పెట్టాలని ఆశిస్తున్నాను" అని యాప్ సహ వ్యవస్థాపకుడు ఇయాన్ లూ తెలిపారు.

## రథ సప్తమి వేడుకలకు ప్రభుత్వ సహకారం



**తిరుమల, జనవరి 22:** తిరుమల శ్రీవారిని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గురువారం ఉదయం దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు తన విదేశీ పర్యటనను ముగించుకుని శుక్రవారం రాష్ట్రానికి రానున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం అక్కడ పెద్దఎత్తున పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారని ఆనం వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని ఆలయాలు శోభాయమానంగా ఉన్నాయన్న ఆయన.. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించామన్నారు. హిందూ ధర్మ ఆచారాలకు అనుగుణంగా సంక్రాంతిని విజయవంతంగా జరుపుకున్నామని మంత్రి చెప్పుకొచ్చారు.ఆంధ్రప్రదేశ్‌ను ఆధ్యాత్మిక రాజధానిగా అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఆనం అన్నారు. అరసవిల్లి సూర్యనారాయణ దేవాలయంలో జరిగే రథ సప్తమి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి అచ్చెన్నాయుడు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. సంబంధిత ఏర్పాట్లను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడులు సంయుక్తంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. తిరుమలలో జరిగే ఈ వేడుకలకు టీటీడీ బోర్డు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్సవాలకు అన్ని రకాలుగా సహకరిస్తుందని స్పష్టం చేశారాయన.

## ఎయిర్ ఇండియా విమాన సమయం మార్పు




ఢిల్లీ నుంచి హైదరాబాదు మీదుగా తిరుపతికి వచ్చే ఎయిర్? ఇండియా విమాన సర్వీసు సమయాన్ని మార్చారు. ఇప్పటి వరకు మధ్యాహ్నం 2.10గంటలకు రేణిగుంటకు వచ్చే ఈ విమానం 3.10గంటలకు ఢిలీకి బయలుదేరి వెళ్లేది. బుధవారం నుంచి మధ్యాహ్నం 1.45గంటలకు రేణిగుంకు చేరుకుని, 2.10గంటలకు ఢిల్లీకి బయలుదేరి వెళుతుంది.కాగా హైదరాబాదు నుంచి రేణిగుంటకు 7.15గంటలకు వచ్చి 7.40గంటలకు వెళ్లాల్సిన ఎయిర్? అలయన్స్? విమానం ఆలస్యంగా 9.10గంటలకు వచ్చి 9.40గంటలకు వెళ్లింది. అలాగే ముంబై నుంచి 5.20గంటలకు వచ్చి 6.10గంటలకు వెళ్లాల్సిన ఇండిగో విమానం 40 నిమిషాలు ఆలస్యంగా నడిచింది.

## పెద్దారెడ్డి ఎక్కడికొస్తావో రా



**తాడిపత్రి(అనంతపురం):** మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వ్యాఖ్యలు, టీడీపీ వర్గీయుల ప్రతిసవాళ్లతో తాడిపత్రిలో మరోసారి ఉద్రిక్తత కనిపిస్తోంది. 'తాడిపత్రి అభివృద్ధిపై మాట్లాడేందుకు అనంతపురం టవర్‌క్లాక్, కర్నూలు కొండారెడ్డి బురుజు, కడప కోటిరెడ్డి సర్కిల్ ఎ క్కడికైనా రా..' అని వారం క్రితం జేసీ ప్రభాకర్ రెడ్డికి పెద్దారెడ్డి సవాలు విసిరారు. ఆయన వ్యాఖ్యలపై టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు మండిపడ్డారు. 'అక్కడికెక్కడికో ఎందుకు భగత్‌సింగ్ నగర్‌లో ఉన్న పెద్దారెడ్డి బురుజు వద్దకు వచ్చి సవాల్ స్వీకరిస్తాం' అని ప్రతి సవాలు విసిరారు.మరోవైపు పెద్దారెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెద్దారెడ్డి, ఆయన అనుచరులపై గురువారంలోపే కేసులు నమోదు చేయకపోతే 23న ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలో 23వ తేదీన టీడీపీ కార్యకర్తలు, జేసీ అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని సోషల్ మీడియా వేదికగా పిలుపుని చ్చారు. దీంతో తాడిపత్రిలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే ప్రమాదం కనిపిస్తోంది. పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఏఎస్పీ రోహిత్? కుమార్? చౌదరి జిల్లా అధికారులను సంప్రదించి, కిందిస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారని తెలిసింది.భయాందోళనల్లో ప్రజలుపెద్దారెడ్డి, టీడీపీ నేతల సవాళ్ల నేపథ్యంలో పట్టణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. భగత్‌సింగ్ నగర్, సంజీవ నగర్ ప్రజలకు టెన్షన్ పట్టుకుంది. తాడిపత్రికి పెద్ద ఎత్తున పోలీసు బలగాలు వస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలి
## జనసైనికులకు పవన్ దిశానిర్దేశం




**అమరావతి, జనవరి 22:** జనసేనపై ఎలాంటి దుష్టశక్తుల దృష్టి పడకుండా కాపుకాస్తున్న జన సైనికులు, వీర మహిళలు, నాయకులు సర్వదా ప్రశంసనీయులని డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్( కొనియాడారు. గురువారం నాడు అమరావతిలో జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులతో పవన్ సమావేశం నిర్వహించారు. పార్టీ సంస్థాగత విషయాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు పవన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో వ్యక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేనకు ఆపాదించడానికి కిరాయి వక్తులు, మాధ్యమాలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా వివాహేతర సంబంధాల రచ్చను కూడా పార్టీపై రుద్దాలని మార్గాలను అన్వేషిస్తున్నాయని పవన్ తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి ప్రచారాలను తీవ్రంగా ఖండించవలసి ఉందని పార్టీ నేతలకు సూచించారాయన. రాజ్యాంగ బద్ధంగా, ప్రజాసేవే పరమావధిగా జనసేన ప్రయాణం అప్రతిహతంగా కొనసాగుతుందన్నారు. ఈ ప్రయాణంలో తోడూ నీడగా ఉన్న జనసేన శ్రేణులకు జనసేనాని పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ విజయసాయి రెడ్డిపై ఈడీ ప్రశ్నల వర్షం



**అమరావతి, జనవరి 22:** ఏపీ లిక్కర్ స్కామ్? కేసుకు సంబంధించిన కేసులో మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి హైదరా బాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఎదుట హాజరయ్యారు. ముగ్గురు అధికారులతో కూడిన ఈడీ బృందం.. రూ.3500 కోట్ల లిక్కర్ కుంభకోణంలో జరిగిన అవకతవకలపై మాజీ ఎంపీని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమంగా వచ్చిన నగదును విదేశాలకు తరలించడం, హవాలా, షెల్ కంపెనీలపై ఈడీ ఆరా తీస్తోంది. డిజిటల్ పేమెంట్స్ కాకుండా నగదు రూపకంగా ఎందుకు వసూలు చేశారని ఈడీ ప్రశ్నించినట్లు సమాచారం. మద్యం పాలసీ రూపకల్పనపై మూడు సార్లు తన సమక్షంలోనే సిట్టింగ్?లు జరిగాయని.. కానీ ఈ పాలసీతో తనకు సబంధం లేదని విజయసాయి రెడ్డి వాంగ్మూలం ఇచ్చినట్టు తెలుస్తోంది. విధాన నిర్ణయాల నుంచి రహస్య ఆర్థిక లావాదేవీలపై ఈడీ ఆయనపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం.కాగా.. ఈ కేసుకు సంబంధించి ఏపీ సిట్ అధికారులు దర్యాప్తు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ ఈసీఐఆర్ నమోదు చేసింది. ఈ స్కామ్‌లో భారీగా ఆర్థిక లావాదేవీలు జరిగాయని, షెల్ కంపెనీలకు అక్రమంగా నగదు తరలించారని, హైదరాబాద్ కేంద్రంగా మద్యం రూపకల్పన, భారీ స్థాయిలో అవినీతి జరిగిందని సిట్ గుర్తించింది. అయితే.. ఇందులో మనీలాండరింగ్ కోణం ఉందని ఈడీ భావించింది. అందులో భాగంగానే విజయసాయిరెడ్డికి నోటీసులు పంపిన ఈడీ.. వ్యక్తిగతంగా నేడు విచారణకు రావాల్సిందిగా పేర్కొంది.ఏపీ లిక్కర్ స్కామ్ దేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా పలువురు భావిస్తుండగా.. దాదాపు రూ.3,500 కోట్ల వరకు స్కామ్ జరిగినట్లు ఏపీ సిట్ ఆధారాలతో సహా బయటపెట్టిన విషయం తెలిసిందే. ఇందులో ముడుపులు, మద్యం పాలసీ రూపకల్పనలో అవకతవకలు, అవినీతి జరిగిందని సిట్ గుర్తించింది. ముడుపుల ద్వారా వచ్చిన నగదును షెల్ కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారని.. విదేశీ అకౌంట్లకు జమయ్యిందనే అభియోగాలు, ఆరోపణల నేపథ్యంలో దీనిపై ఈడీ అధికారులు పూర్తి స్థాయిలో విజయసాయి నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయనున్నారు.

## రేణిగుంట సబ్‌డివిజన్‌లోకి రైల్వే కోడూరు సర్కిల్






తిరుపతి: జిల్లాల పునర్వ్యవస్థీకరణ ఫలితంగా తిరుపతి జిల్లాలో పోలీసు సబ్ డివిజన్లు, సర్కిళ్ళు కూడా మార్పుచేర్పులకు గురయ్యాయి. నెల్లూరు జిల్లాలో గూడూరు సబ్ డివిజన్‌ను కలపడంతో జిల్లాలో పోలీసు సబ్ డివిజన్ల సంఖ్య తొమ్మిది నుంచీ ఎనిమిదికి తగ్గింది. గూడూరు రూరల్ సర్కిల్ నెల్లూరు జిల్లాలో కలవడం, పాకాల సర్కిల్ రద్దు కావడం వంటి నిర్ణయా లతో సర్కిళ్ళ సంఖ్య 12నుంచి 10కి తగ్గింది. అదే సమయంలో రైల్వే కోడూరు సర్కిల్‌చేరడంతో జిల్లాలో సర్కిళ్ళ సంఖ్య 11కు చేరింది. ఇప్పటి వరకూ జిల్లాలో కొనసాగిన గూడూరు సబ్ డివిజఎ నెల్లూరు జిల్లాలో విలీనమైంది.దాని పరిధిలోని గూడూరు సర్కిల్, గూడూరు, కోట, చిల్లకూరు పోలీసు స్టేషన్లు కూడా ఆ జిల్లాలో విలీనమయ్యాయి. కొత్తగా అన్నమయ్య జిల్లా రాజంపేట పోలీస్ సబ్ డివిజన్ నుంచీ రైల్వే కోడూరు సర్కిల్ దాని పరిధిలోని ఐదు పోలీసు స్టేషన్లు తిరుపతి జిల్లాలోకి వచ్చాయి.పాకాల సర్కిల్ కనుమరుగునాయుడుపేట సబ్ డివిజన్‌లోకివాకాడు, వెంకటగిరి సర్కిళ్ళుపోలీసు సబ్ డివిజన్ సర్కిళ్ళ పునర్వ్యవస్థీకరణ ఫలితంపాకాల పోలీస్ సర్కిల్‌ను తొలగించి అక్కడి స్టేషన్‌ను అర్బన్ పోలీస్ స్టేషన్ మార్చారు. నాయుడుపేట పోలీస్ సబ్ డివిజన్ పరిధి అమాంతం పెరిగింది. ఇప్పటి దాకా గూడూరు సబ్ డివిజన్‌లో వున్న వాకాడు సర్కిల్, వాకాడు, చిట్టమూరు పోలీసు స్టేషన్లు నాయుడుపేట సబ్ డివిజన్‌లోకి కలిశాయి. అలాగే గూడూరు సబ్ డివిజన్‌లో వున్న వెంకటగిరి సర్కిల్, వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి పోలీసు స్టేషన్లు సైతం నాయు డుపేట సబ్ డివిజన్ పరిధిలోకి వచ్చాయి.రాజంపేట సబ్ డివిజన్‌పరిధిలో కొనసాగిన రైల్వే కోడూరు పోలీస్ సర్కిల్ తాజా మార్పులతో రేణిగుంట సబ్? డివిజన్‌లో కలిసింది. రైల్వే కోడూరు సర్కిల్‌తో పాటు దాని పరిధిలోని రైల్వే కోడూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లి, పెనగలూరు, చిట్వేలి పోలీసు స్టేషన్లు కూడా రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోకి వచ్చాయి. ఇప్పటి వరకూ జిల్లాలో 53 స్టేషన్లు వుండేవి. గూడూరు వన్ టౌన్ టూ టౌన్, రూరల్ స్టేషన్లు, కోట, చిల్లకూరు స్టేషన్లు నెల్లూరు జిల్లాలో కలిసిపోవడంతో స్టేషన్ల సంఖ్య 53 నుంచీ 48కి తగ్గింది. అయితే రాజంపేట సబ్? డివిజన్ పరిధి నుంచీ రైల్వే కోడూరు, ఓబులవారిపల్లి, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు స్టేషన్లు కొత్తగా జిల్లాలోకి రావడంతో జిల్లాలోని పోలీసు స్టేషన్ల సంఖ్య తిరిగి 53కు చేరుకుంది.

## జగన్ నువ్వలా మాట్లాడితే జనం నవ్వడం ఖాయం



**అమరావతి, జనవరి 22:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. క్యారెక్టర్ లేని జగన్ క్రెడిట్ గురించి మాట్లాడుతున్నారన్నారు. ఆయనకు ఇవ్వాల్సిన క్రెడిట్ ఏమిటో ఈ సందర్భంగా ప్రస్తావించారు మంత్రి గొట్టిపాటి. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏం చేశారని క్రెడిట్ ఇవ్వాలని ప్రశ్నించారు. 'రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడం సహా విద్యుత్ శాఖను సర్వనాశనం చేసినందుకు జగన్ రెడ్డికి కచ్చితంగా క్రెడిట్ ఇవ్వాల్సిందే' అని వ్యంగాస్త్రాలు సంధించారు రవికుమార్.రూ. 30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసినందుకు జగన్‌కు క్రెడిట్ ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచినందుకు.. పీపీఏలను రద్దు చేసినందుకు కచ్చితంగా మరో క్రెడిట్ ఇవ్వాలంటూ విమర్శలు గుప్పించారు. మళ్లీ ఏ మొహం పెట్టుకుని.. 'జగనే ఉండి ఉంటే...' అని మాట్లాడుతున్నావంటూ మాజీ సీఎంపై మండిపడ్డారు.జగన్ ఉండి ఉంటే ఆంధ్రప్రదేశ్ అప్పుల కుప్పగా మారేదని, విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యేదని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు గొట్టిపాటి. రాష్ట్రాన్ని చోరీ చేసిన జగన్.. క్రెడిట్ చోరీ గురించి మాట్లాడితే జనం నవ్వుతున్నారంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏపీలో పునర్వైభవం దిశగా కాంగ్రెస్ అగుడులు



**అమరావతి, జనవరి 22:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర రాజకీయాలను దశాబ్దాల పాటు శాసించింది కాంగ్రెస్ పార్టీ. విభజన తర్వాత పరిస్థితి మారిపో యింది. తెలంగాణలో మొదటి పదేళ్లు ప్రతిపక్ష పార్టీగా యాక్టివ్‌గానే ఉంది కాంగ్రెస్. అనంతరం 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి పునర్వైభవం తెచ్చుకుంది. అయితే ఆంధ్రప్రదేశ్?లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఒకప్పుడు రాజకీయాలను శాసించిన పార్టీ.. ఇప్పుడు ఉనికిలో లేకుండా పోయింది. ఈ క్రమంలో సరిగ్గా రెండేళ్ల క్రితం వైఎసర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసిన తర్వాత.. ఏపీసీసీ అధ్యక్షురాలు అయ్యారు వైఎస్ షర్మిల.కాంగ్రెస్ పాదయాత్రకాగా, షర్మిల రాకతో పార్టీకి పునర్వైభవం వస్తుందని.. పార్టీ మారుతుందని అంతా భావించారు. కానీ ఆ తర్వాత ఉనికి చాటుకోవడానికే కాంగ్రెస్ తిప్పలు పడుతూ వస్తోంది. ప్రజల్లోకి బలంగా వెళ్లలేకపోతోంది. ఈ నేపథ్యంలో పార్టీ బలోపేతానికి అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇన్నేళ్ల తర్వాత కార్యకర్తలను యాక్టివ్ చేసేందుకు కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఏపీ కాంగ్రెస్ పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. త్వరలో రాష్ట్రంలో మూడు రోజుల పాటు పాదయాత్ర చేయాలని అగ్రనేతలు నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు తొలగించడంపై నిరసనలకు పిలుపునిచ్చారు.పాదయాత్ర షెడ్యూల్..సీనియర్ నేత రఘువీరా రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. 'గాంధీ సందేశయాత్ర' పేరుతో ఈ పాదయాత్రను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన తేదీల షెడ్యూల్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. జనవరి 28, 29, 30 తేదీల్లో రఘువీరారెడ్డి రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టనున్నారు. కాగా, ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యక ర్తలు పాల్గొనాలని సీనియర్ నేతలు పిలుపు నిచ్చారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలు మర్చిపోయేలా కుట్ర జరుగుతోందన్నారు. అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికిపై మహాత్మా గాంధీ పేరును కేంద్ర ప్రభుత్వం తొలగిస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రం తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర తీరు మారకపోతే ఉద్యమాన్ని మరింత విస్తరిస్తామని హెచ్చరించారు.మరోవైపు, ఇటీవల జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ జాబితా విడుదల చేశారు. జిల్లాలు, ముఖ్య పట్టణాలకు కలిపి 41 మంది అధ్యక్షుల పేర్ల ఈ లిస్ట్?లో పేర్కొన్నారు. ఏఐసీసీ పర్యవేక్షకులు.. అనేక సమీక్షలు, కార్యకర్తల అభిప్రాయాలు, ముఖ్య వ్యక్తులతో చర్చలు జరిపి సమర్పించిన నివేదికల ఆధారంగా.. కొత్త అధ్యక్షులను నియమించినట్లు తెలిపారు.

## చిమ్ములు చిమ్ముతున్న మిర్చి ధర



**గుంటూరు 2026 జనవరి 22,** గురువారం గుంటూరు మిర్చి మార్కెట్ మిర్చి ధరలు, మార్కెట్ పరిస్థితి ఎలా ఉందో ఈ కథనంలో తెలుసుకుందాం. గురువారం మార్కెట్?కు మొత్తం 61,000 బస్తాల కొత్త మిర్చి చేరింది. ఇందులో నాన్-ఏసీ 40,000 నుంచి 45,000 బస్తాలు, ఏసీ 15,000 నుంచి 16,000 బస్తాలు వచ్చినట్లు తెలుస్తోంది. మార్కెట్‌కు వచ్చిన సరుకులో, ముఖ్యంగా ఏసీ శాంపిల్స్‌లో తేజా రకాలు అధికంగా కనిపించాయి, ఇది ఆ రకాల ధరలపై ప్రభావం చూపింది.రకాల వారీగా మిర్చి ధరల వివరాలుతేజా రకాలు: తేజా, షార్కు తేజా, రోమి 26 వంటి తేజా సెగ్మెంట్ రకాల ధరలలో గురువారం కాస్త స్లో అయినట్లు కనిపించింది. భారీగా సరుకు రావడం వల్ల ఈ రకాలపై ఒత్తిడి పడింది. కొత్త తేజా రకాలు గరిష్టంగా రూ. 19,000 పలికాయి. ఏసీ తేజా రకాలు రూ. 18,500 నుంచి రూ. 19,000 లోపు అమ్ముడయ్యాయి. షార్కు తేజా, రోమి రకాలు రూ.17,000 లోపే పలికా యి.కర్నూల్ డీడీ, నాటు, సీడ్ రకాలు: తేజా రకాల మినహా, ఇతర రకాల మార్కెట్ స్థిరంగా, డిమాండ్?తో కొనసాగింది. కర్నూల్ డీడీ 341 రకం గరిష్టంగా రూ. 25,000 పలికింది, కనిష్టంగా రూ16,000 క్వింటా అమ్ముడయ్యాయి. మధ్యస్థ రకాలకు రూ.16,000 నుండి రూ.20,000 వరకు ధరలు నమోదయ్యాయి. సీడ్ రకాలకు డిమాండ్ తగ్గకుండా, మార్కెట్ బాగానే ఉంది. నెంబర్ ఫైవ్ కొత్త మిర్చి రకాలు రూ.16,000 నుంచి రూ. 23,000 వరకు, నాణ్యతను బట్టి రూ.23,500 నుండి రూ.24,000 వరకు పలికాయి.బ్యాడిగి రకాలు: 355 బ్యాడిగి కొత్త రకాలు రూ.16,000 నుంచి రూ.22,000 వరకు అమ్ముడయ్యాయి. సింజెంటా బ్యాడిగి కొత్త మిర్చి రకాలు రూ.15,000 నుంచి రూ.21,000 వరకు పలికాయి.ఇతర ప్రధాన రకాలు: 2043 ఈ రకం మార్కెట్ బాగానే ఉంది. నాణ్యత ఉన్న మిర్చి లభ్యత తక్కువగా ఉండటంతో, మంచి నాణ్యతకు రూ.30,000 పైన, ఏసీ రకాలకు రూ.35,000 వరకు ధరలు నమోదయ్యాయి. సాధారణ క్వాలిటీ రూ.30,000 నుంచి రూ.32,000 వరకు పలికింది.బంగారం: కొత్త మిర్చి రకాలు రూ.15,000 నుంచి రూ.20,000 వరకు అమ్ముడ య్యాయి. ఏసీ రకాలు రూ.19,500 నుంచి రూ20,000 వరకు పలికాయి.బుల్లెట్: ఈ రకం కూ బంగారం రకం వలె రూ.15,000 నుంచి రూ.20,000 వరకు పలికింది. ఏసీ రకాలు రూ.19,500 నుంచి రూ.20,000 వరకు అమ్ముడయ్యాయి.273 కుబేరా: నాణ్యతను బట్టి రూ.20,000 నుంచి రూ.21,000 వరకు, ఒరిజినల్ నాణ్యత రూ.22,000 వరకు పలికింది. ఏసీ రకాలు రూ.20,000 నుంచి రూ.21,000 వరకు పలికాయి.నాటు రకాలు: రూ.21,000 నుంచి రూ.22,000 వరకు అమ్ముడయ్యాయి. 334 రకం కూడా నాణ్యతను బట్టి రూ.22,000 వరకు పలికింది.ఆర్మూర్: ఈ రకం రూ.17,000 నుండి రూ.17,500 వరకు అమ్ముడై, అమ్మకాలు బాగానే ఉన్నాయి. కొత్తవి రూ.17,500 వరకు పలికాయి, బుధవారం రూ.18,000 కూడా జరిగింది. ఏసీ రకాలు రూ.16,500 నుంచి రూ.17,500 వరకు పలికాయి.క్లాసిక్: ఈ రకం రూ.17,000 పరిధిలో మార్కెట్ నడుస్తోంది.108 వన్: కొత్తవి రూ.15,000 నుంచి రూ.16,000 నుంచి ప్రారంభమై, నాణ్యతను బట్టి రూ.23,000 వరకు, గరిష్టంగా రూ.23,500 వరకు పలికాయి.నాందేడ్ సీడ్ రకాలు: రూ.15,000 నుంచి రూ.16,000 పరిధిలో ఉన్నాయి ఎల్లో మిర్చి:నాణ్యమైన డీలక్స్ రకాలు రూ.48,000 నుంచి రూ.49,000 వరకు అద్భుతంగా అమ్ముడయ్యాయి.

# ఐఐటీ హైదరాబాద్‌లో విజ్ఞాన భాండాగారం

**హైదరాబాద్:** పుస్తకాలు మన అభివృద్ధికి ప్రముఖ పాత్ర పోషిస్తాయి. అందుకే వాటిని భద్రపరుచుకోవడం చాలా అవసరం. ఈ పుస్తక జ్ఞానాన్ని భద్రపరచటానికి కొన్ని వందల సంవత్సరాలుగా ఎన్నో గ్రంథాలయాలు కీలకంగా వ్యవహరించాయి. అయితే నేటి తరం పిల్లలకు పుస్తకాలపై శ్రద్ధ చాలా తక్కువ. ఈ మధ్య కాలంలో ఏదైనా విషయాలను తెలుసుకోవాలంటే సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్, టీవీ వంటి వాటిపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. కానీ ఈ జనరేషన్‌లో ఎంతో మంది గ్రంథాలయానికి వెళ్లి చదువుకోడానికి ఇష్ట పడుతున్నారు. కానీ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ విభాగానికి చెందిన లైబ్రరీలోకి వెళ్తే మళ్లీ బయటకి రావాలని అనిపించదు. అక్కడ అంత విశాలంగా ఉంటుంది. మనకు కావల్సిన అన్ని సదుపాయాలు అక్కడే ఉన్నాయి. సాంకేతికతకు అద్భుత నిదర్శనంగా : అది కేవలం గ్రంథాలయం కాదు. అత్యాధునిక నిర్మాణ శైలితో కూడిన భవనం ఇది. ఇక్కడ సాంకేతి కతకు అద్భుత నిదర్శనం, విద్యాసంస్థలతో పాటు ఇతర ప్రాంతాల్లో గ్రంథాల యాలంటే 2-3 అంతస్తులతో నిర్మాణాలుంటాయి. అంతేకాదు నిర్దేశించిన గదులలో ర్యాక్?లు, బీరువాల్లో పుస్తకాలను అమర్చారు. పాఠకులు చదువుకునేందుకు వీలుగా



కుర్చీలు, బెంచీలు అమర్చుతారు. ఈ కందిలోని ఐఐటీ హైదరా బాద్‌లో మాత్రం జపాన్‌కు చెందిన టోక్యో యూనివర్సిటీ ప్రొఫెసర్‌వై.ఖవాజీ సహకారంతో దిగుడు బావుల నిర్మాణాన్ని పోలిన విధంగా లైబ్రరీని నిర్మించారు.కియోస్క్‌లో పుస్తకాలు వెతుకుతున్న విద్యార్థిని అంతస్తుల్లో హాళ్లు, దిగుడు బావి మధ్యలో పుస్తకాలు : ఈ గ్రంథాలయంలో దిగుడు బావి మధ్యలో పుస్తకాలు అమర్చారు. చుట్టూ అంతస్తుల వారీగా గదులు ఉండేలా ఈ భవనాన్ని మోడ్రన్? టెక్నాలజీని వినియోగించి నిర్మాణం చేశారు. పుస్తకాల అర చుట్టూ ఉండే అంతస్తుల్లో విద్యార్థులు కూర్చుని చదువుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈ భవనం జి+3గా ఉండే ఈ గ్రంథాలయంలో అధ్యాపకులు, విద్యార్థులు ఇతర పేరొందిన ఐఐటీలతో పాటు విదేశాలలోని విద్యా సంస్థల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించే సాంకేతికత అందుబాటులో ఉంది. అంతేకాదు ఇ-పుస్తకాలను చదువుకునేందుకు ఇంటర్నెట్‌తో కూడిన డిజిటల్ రూమ్స్‌ను సమకూర్చారు. అత్యాధునిక సెమినార్? హాళ్లు ఉన్నాయి.సూర్య కిరణాలు ప్రసరించేలా : ఈ గ్రంథాలయం దిగుడుబావి నమూనాలో నాలెడ్జ్ వెల్‌ను ప్రామాణికంగా తీసుకుని ఈ భవనాన్ని నిర్మిం చారు. బయట సూర్యకిరణాలు అన్ని అంతస్తుల్లో కి ప్రసరిం పజేయడం ద్వారా కరెంట్ బిల్లు తగ్గనుంది. అయితే ప్రస్తుతం ఈ లైబ్రరీలో 36 విదేశీ భాషలకు చెందిన 50 వేల సాధారణ పుస్తకాలు, 3.50 లక్షల ఇ-పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

# మేడారం వెళ్లాలంటే ట్రాఫిక్ సమస్య ఉంటుందని హెలికాప్టర్


**మేడారం:** మేడారం మహాజాతరకు ఎంతో ఘన చరిత్ర ఉంది. జాతర మొదలు కాకముందే నెల రోజుల నుంచి భక్తులు మేడారానికి బయలుదేరుతారు. అమ్మావార్లను దర్శించుకొని. అక్కడి అందా లను ఆస్వాదిస్తుంటారు. అయితే.. మహాజాతర దగ్గర పడుతున్నా కొద్దీ.. అక్కడకు వెళ్లాలంటే చాలా మంది ట్రాఫిక్ సమస్య ఉంటు ందని భయపడుతుంటారు. అలాంటి ట్రాఫిక్ సమస్యతో ఇబ్బం దులు లేకుండా.. ప్రభుత్వం ఓ అద్భుత సౌకర్యాన్ని ప్రవేశపె ట్టింది. అదే హెలికాప్టర్‌లో ప్రయాణం. తెలం గాణ కుంభ మేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర భక్తుల కోసం ప్రభుత్వం సరికొత్త సౌకర్యాన్ని అందు బాటులోకి తెచ్చింది. గగనతలం నుంచి జాతర అందాలను వీక్షించేందుకు.. వేగంగా మేడారం చేరుకునేందుకు వీలుగా హెలికాప్టర్ సేవలు గురువారం (జనవరి 22) నుంచి ప్రారంభ మయ్యాయి. తెలం గాణ పర్యాటక శాఖ, తుంబి ఎయిర్‌లైన్స్ సంయుక్తంగా ఈ సేవలను అందిస్తున్నాయి.హెలికాప్టర్ సేవల వివరాలు.భక్తుల అవసరాలకు అనుగుణంగా రెండు రకాల సర్వీసులను అధికా రులు ఏర్పాటు చేశారు. హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్



కళాశాల మైదానం నుంచి మేడారం వరకు నేరుగా వెళ్లాలనుకునే వారికి ప్రత్యేక ప్యాకేజీ అందుబాటులో ఉంది. ఇక్కడి నుంచి మేడారం వెళ్లి, తిరిగి రావడానికి (అప్ అండ్ డౌన్) ఒక్కో వ్యక్తికి రూ. 35,999 ఛార్జీగా నిర్ణయించారు. ఒక వేళ మీరు జనవరి 23వ తేదీ లోపే బుక్ చేసుకుంటే డిస్కౌంట్ పోను రూ.30,999 చెల్లించాల్సి ఉంటుంది.మేడారం పరిసరాల్లో జాతర సందడిని ఆకాశం నుంచి చూడాలనుకునే వారి కోసం జాయ్ రైడ్స్ నిర్వహిస్తున్నారు. మేడారం సమీపంలోని పడిగాపూర్ వద్ద ఉన్న హెలిప్యాడ్ నుంచి ఈ సర్వీసులు మొదలవుతాయి. సుమారు 6 నుంచి 7 నిమిషాల పాటు సాగే ఈ విహారానికి ఒక్కొక్కరికి రూ. 4,800 వసూలు చేస్తారు. జనవరి 28 నుంచి అసలు ఘట్టం..జనవరి 28 నుంచి మహాజాతర అసలు ఘట్టం మొదలుకానున్నప్పటికీ.. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారం ముందుగానే ఈ సేవలను ప్రారంభించారు. జనవరి 31 వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు హెలికాప్టర్లు అందుబాటులో ఉంటాయి. తాడ్వాయి మండలం ఎలుబాక మీదుగా సాగే ఈ ప్రయాణం భక్తులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది.మరిన్ని వివరాలు లేదా బుకింగ్ కోసం భక్తులు 8530004309 లేదా 9676320139 నంబర్లలో సంప్రదించవచ్చని నిర్వాహకులు సూచించారు. రోడ్డు మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా.. సమయం ఆదా చేసుకుని వనదేవతలను దర్శించుకోవాలనుకునే వారికి ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయి.

# ఇంకా తేలని టీజీపీఎస్సీ గ్రూప్ 1 వివాదం హైకోర్టు తీర్పు మళ్లీ వాయిదా

**హైదరాబాద్, జనవరి 22:** తెలంగాణ రాష్ట్ర గ్రూప్ 1 నియామకాలకు సంబంధించి హైకోర్టు తీర్పు మళ్లీ వాయిదా పడింది. తీర్పు కాపీ సిద్ధం కాలేదని, ఫిబ్రవరి 5న తుది తీర్పు వెల్లడించనున్నట్లు గురువారం (జనవరి 22) డివిజన్ బెంచ్ వెల్లడించింది. టీజీపీఎస్సీ గ్రూప్ 1 నియామకాలపై గతంలో సింగిల్ బెంచ్ స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై టీజీపీఎస్సీతో పాటు, గ్రూప్ 1 పోస్టులకు ఎంపికైన పలువురు అభ్యర్థులు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. ఆ అప్పీళ్లను విచారన జరిపిన ధర్మాసనం స్టే ఎత్తి వేసింది. గతంలోనే విచారణ పూర్తి చేసింది కూడా. నియామకాలు తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని విచారణ సమయంలో తెలిపింది. అనేక మలుపులు తిరిగిన గ్రూప్ 1 మెయిన్స్ ఎగ్జామ్‌లో ఇప్పటికే నియామకాలు కూడా పూర్తయ్యాయి. మొత్తం 562 మందికి రేవంత్ సర్కార్ నియామక పత్రాలు సైతం అందజేసింది. దీనిపై తీర్పు వెలువడాల్సి ఉండగా.. ఫిబ్రవరి 5వ తేదీకి అది వాయిదా పడింది.అసలేం



జరిగిందంటే?టీజీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయని, తిరిగి మూల్యాంకనం చేయాలని పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటీషన్లు వేశారు. విచారణ జరిపిన సింగిల్ బెంచ్ పారదర్శకత లోపించిందన్న కారణంతో గ్రూప్ 1 మార్కుల తుది జాబితా, జనరల్ ర్యాంకులను రద్దు చేసింది. ఫలితాలు రద్దుచేసి, తిరిగి మూల్యాంకనం చేయాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. జవాబుపత్రాలను పునర్ మూల్యాంకనం చేయలేనిపక్షంలో మళ్లీ పరీక్షలు నిర్వహించాలని సింగిల్ జడ్జి తీర్పు వెలువరించింది. అయితే ఆ తీర్పును సవాలు చేస్తూ టీజీపీఎస్సీతోపాటు, ఇప్పటికే గ్రూప్ 1 నియామక పత్రాలు అందుకున్న పలువురు హైకోర్టు డివిజన్? బెంచ్?ను ఆశ్రయించారు. ఈ అప్పీళ్లపై హైకోర్టు గతంలోనే విచారణ పూర్తి చేసి, తీర్పు రిజర్వ్? చేసింది. గురువారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. అది మళ్లీ ఫిబ్రవరి 5కి వాయిదా పడింది.

# ఎన్ని నోటీసులు ఇచ్చినా బిడ్డా నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటాం

మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సమక్షంలో బీఆర్‌స్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రజలు ప్రశ్నిస్తున్నారని డైవర్షన్ టాక్టిక్స్ చేస్తున్నాడు. నిన్న నాకు నోటీసులు ఇచ్చిండు.. నేడు కేటీఆర్‌కు ఇచ్చిండన్నారు.కేటీఆర్ ఒకవైపు నుంచి నిలదీస్తుండు.. ఇంకోవైపు నుంచి నేను అడుగుతనే ఉన్నా. సమాధానాల్లేవ్.. నీ బొగ్గు కుంభకోణంలో నీ బావమరిదికే నువ్వు సాయం చేసినవ్ నీ సంగతి ఏందంటే.. దాని మీద సమాధానం లేదు. సిట్ నోటీసులు పంపుతుండు. భయపడుతమనుకుంటున్నవా..? నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా బిడ్డా నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటామని హరీశ్ రావు స్పష్టం చేశారు.మహాలక్ష్మి ఇచ్చే దాకా అడుగుతాం. రైతు రుణమాఫీ అడుగుతాం. నువ్వు అవ్వా తాతలకు రూ.4వేలు ఇచ్చేదాకా అడుగుతం. నువ్వు తులం బంగారం ఇచ్చే దాకా అడుగుతనే ఉంటం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇచ్చేదాకా రేవంత్ రెడ్డి వెంట పడుతూనే ఉంటం. నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా నీ వెంటనే పడ్తమని హరీశ్ రావు హెచ్చరించారు.మనం మున్సిపల్ ఎన్నికల్లో పనిచేసుకోవద్దు. ఈ సిట్ నోటీసులు ఇచ్చి దాని చుట్టూ తిరగాలే. నీ బావమరిది బొగ్గు



కుంభకోణం భయటకు రావొద్దు. ఈ సిట్ నోటీసులమీద డైవర్షన్ పాలిటిక్స్ చేయాలే. ఈ డ్రామాలు నడవవు.. జనాలకు అన్నీ అర్థమైపోయినయి. నువ్వు ప్రజలను మోసం చేసినవని హరీశ్ రావు మండిపడ్డారు.మెదక్ అభివృద్ధి కోసం చేసిన ఒక్క పనిని చూపించగలరా..?ఇందిరా గాంధీ హయాం నుంచి 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా గురించి ఊరించింది తప్ప జిల్లాను చేయలేదు. కానీ కేసీఆర్ మాట ఇచ్చి, మెదక్‌ను జిల్లాగా చేసి చూపించారని హరీశ్ రావు అన్నారు. . ఒకప్పుడు వారానికి ఒకసారి మంచినీళ్లు వచ్చే మెదక్ లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన మంజీరా జలాలు అందించాం. కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, 100 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, మైనార్టీ స్కూల్స్, రైతు బజార్, గ్రంథాలయం, షాదీఖానా.. ఇవన్నీ బీఆరస్ హయాంలోనే వచ్చాన్నారు.మెదక్‌కు రైలు తెచ్చింది. పట్టణంలో నాలుగు లైన్ల రోడ్లు వేసింది, ఘనపురం కాలువలను ఆధునీకరి ంచింది, హల్దీ వాగుపై చెక్ డ్యాములు కట్టింది కేసీఆర్ ప్రభుత్వమేనని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయింది. మెదక్ అభివృద్ధి కోసం చేసిన ఒక్క పనిని చూపిం చగలరా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన మెదక్ ను అధ్వాన్నంగా మార్చింది. మైనార్టీలకు 4000 కోట్లు బడ్జెట్ పెడతామని మోసం చేశారు. ఇమామ్, మౌజంలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఘనపురం ప్రాజెక్టు కింద క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి తీసుకొచ్చారు.కేసీఆర్ రైతుబంధు నిధులు నాట్లకు ఇస్తే.. రేవంత్ రెడ్డి కేవలం ఓట్ల కోసమే ఇస్తున్నారు. ట్రాఫిక్ చలాన్ల పేరుతో ప్రజలకు తెలియకుండానే బ్యాంక్ అకౌంట్ల నుండి డబ్బులు కట్ చేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. నువ్వు ముఖ్యమంత్రివా లేక సైబర్ నేరగానివా అని హరీశ్ రావు మండిపడ్డారు.

# తెలుగు రాష్ట్రాలకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రానికి మరో కీలక రైలు సౌకర్యం అందుబా టులోకి రానుంది. ఇప్పటికే చర్లపల్లి--ముజఫర్‌పూర్ మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తుండగా, ఇప్పుడు చర్లపల్లి (హైదరాబాద్) తిరువనంతపురం మధ్య మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం కానుంది. ఇది తెలంగాణకు రెండో అమృత్ భారత్ ఎక్స్?ప్రెస్ కావడం విశేషం. ఈ రైలును 2026 జనవరి 23న ప్రధాని నరేంద్ర మోదీ కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం నుంచి జెండా ఊపి ప్రారంభించనున్నారు. అదే రోజున దేశవ్యాప్తంగా నాలుగు అమృత్ భారత్ ఎక్స్?ప్రెస్ రైళ్లను ప్రధాని ప్రారంభించనున్నారు. అందులో ఒకటి తెలంగాణకు కేటాయించబడడం రాష్ట్రానికి ప్రాధాన్యత పెరిగినట్టుగా



భావిస్తున్నారు.ఈ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ వారానికి ఒకసారి సర్వీసు అందిస్తుంది. రైలు నంబర్ 17041 ప్రతి మంగళవారం ఉదయం 7:15 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి, మరుసటి రోజు బుధవారం మధ్యాహ్నం 2:45 గంటలకు తిరువనంతపురం చేరుతుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 17042 ప్రతి బుధవారం సాయంత్రం 5:30 గంటలకు తిరువనంతపురం నుంచి బయలుదేరి, గురువారం రాత్రి 11:30 గంటలకు చర్లపల్లి చేరుతుంది.ఈ రైలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల మీదుగా ప్రయాణిస్తుంది. తెలంగాణలో నల్గొండ, మిర్యాలగూడ స్టేషన్లలో ఆగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, నెల్లూరు, ఒంగోలు వంటి ప్రధాన కేంద్రాలు, తమిళనాడులో కోయంబత్తూర్, సేలం, ఎరోడ్, కాట్పాడి.. కేరళలో పాలక్కాడు, త్రిశూర్, ఎర్నాకులం, కొట్టాయం, , వర్కల మీదుగా తిరువనంతపురానికి చేరుకుంటుంది.

# మేడారం ఎఫెక్ట్ బెల్లం కొనుగోళ్లు ముమ్మరం

- సమ్మక్క-సారలమ్మ జాతరకు సిద్ధమవుతున్న భక్తులు



**వెంకటాపూర్(ములుగు):** గిరిజన ఆదివాసీ జాతర సమ్మక్క-సారలమ్మ() వనదేవతల జాతరకు అన్నీ సిద్ధమవుతున్నాయి. జాతర సమయం సమీపిస్తున్నకొద్దీ అధికార యంత్రాంగం భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ముమ్మరం చేసింది. రెండేళ్లకోసారి నిర్వహించే జాతర వేడుకలు మాఘశుద్ధ పౌర్ణమికి ముందు నాలుగురోజులపాటు సమ్మక్క-సారలమ్మ జాతరను భక్తులు కోలాహలంగా జరుపుకుంటారు. పేరుకే గిరిజన జాతర అయినప్పటికీ అన్నివర్గాలకు చెందిన భక్తులు భక్తిశ్రద్ధలతో వనదేవతలకు పూజలు చేస్తారు.ఈనెల 28నుంచి సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా తల్లులను దర్శించి మొక్కులు చెల్లించడానికి భక్తజనం సిద్ధమవుతున్నారు. వనదేవతలకు బెల్లం(బంగారం) కొనుగోలు చేసి భక్తులు పంచిపెడుతున్నారు. దీంతో బెల్లందుకాణాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మార్కెట్లో 10కిలోల బెల్లంముద్దలు రూ.50 కిలో అయితే రూ.55వరకు అమ్మకాలు కొనసాగుతున్నాయి.చక్కెర కిలో రూ.43కు లభిస్తుంది. బెల్లం పంచిపెట్టని వారు కొందరు చక్కెరను కూడా పంచిపెడుతున్నారు. మహాజాతర సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఈ సీజన్?లో బెల్లం, చక్కెర, మేకలు, కోళ్లు, మద్యం, వాహనాల అద్దెలు, కొబ్బరికాయలు, తదితర వ్యాపారాలపై దాదాపు రూ.20కోట్లకుపైగానే ఉంటుందని అధికారులు అంచనావేస్తున్నారు.

# ఐదేళ్ల బాలుడిపై వీధి కుక్క దాడి



**హైదరాబాద్:** సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదేళ్ల బాలుడిపై ఓ వీధి కుక్క దాడి చేసింది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ దాడి ఘటనా సంబంధిత దృశ్యాలు సమీపంలోని సీసీటీవీలో రికార్డయ్యాయి. ఈ వీడియోలో.. బాలుడు నడుచుకుంటూ వస్తుండగా.. అటుగా వచ్చిన ఓ శునకం అకస్మాత్తుగా దాడి చేసింది. భయంతో ఆ బాలుడు బిగ్గరగా కేకలు వేయగా.. స్థానికులు అక్కడకు చేరుకుని ఆ కుక్కను తరిమికొట్టారు. అప్పటికే బాలుడి ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆ చిన్నారిని చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనపై సూరారం ప్రాంతవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వీధుల్లో కుక్కల సమస్య ఉందని, ఒంటరిగా పిల్లలు బయటకు వెళితే కుక్కలు దాడులు చేస్తున్నాయన్నారు. పిల్లలే కాదు.. పెద్దలపై కూడా దాడులకు పాల్పడుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం గురించి గాజుల రామారం సర్కిల్ అధికారులకు గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఆర్టీసీలో యూనియన్లను అనుమతించి ఎన్నికలు నిర్వహించాలి



**నల్లగొండ:** ఆర్టీసీలో యూనియన్లు అనుమతించి ఎన్నికలు నిర్వహించాలని, విద్యుత్ బస్సుల విధానంలో ఆర్టీసీకి అవకాశం కల్పించాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో గౌరవాధ్యక్షుడు, సిఐటియు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, రీజియన్ అధ్యక్షుడు కందుల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా డిపోలో డిమాండ్స్ డేలో భాగంగా బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీజీఎసర్టీసీలో యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు ఎన్నికలు జరపా లన్నారు. కేంద్రం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రాష్ట్రంలో అమలు చయబోమని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపాలని డిమాండ్ చేశారు. విద్యుత్ బస్ ల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీలకు అవకాశం కల్పించాల?న్నారు. ప్రజలు, ఆర్టీసీపై భారాలు మోపే విద్యుత్ సవరణ బిల్లు 2025 ఉప సంహరించుకోవాలని కోరారు. రిటైర్డ్? అయిన వారికి రావాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని, ఎం వి యాక్ట్ 2019 లో సవరణలు చేయాలని కోరారు.2021, 2025 వేతన ఒప్పందాలను చేయాలని. 2017 వేతనాల ఆధారంగా అలవెన్సులు పెంచాలని విజ్ఞప్తి చేశారు. స్కీమ్ లలో రిక్రూట్?మెంట్ అయిన పిల్లలకు ఆర్టీసీలో వెంటనే ఉద్యోగాలు కల్పించాలని, హైర్ పింఛన్ వసతులకు సంబందించిన డిమాండ్ లెటర్ రాక కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారని బస్ భవన్?లో వీరి సమస్యలను ఆర్టీసీ అధికారులు పరిష్కరించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు సంవత్సరాల నుండి రిటైర్డ్? ఉద్యోగులకు పింఛన్ డబ్బులు రాక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు వ్యవస్థలను పూర్తిగా రద్దు చేయాలన్నారు. కార్మికులకు ఎప్పుడు అడిగినా కూడా లీవులు ఇవ్వడం లేదన్నారు.

# నాగర్ కర్నూల్ మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగరేస్తాం

**నాగర్ కర్నూల్ :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ధీమాను వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని 12, 13 వార్డులలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలు బొడ్రాయి, పోచమ్మ, ఈదమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయా వార్డుల పరిధిలోని కాలనీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత త్రాగునీటి సమస్య ఏర్పడిందని స్థానికులు వివరించారు. 420 హామీలు , 6 గ్యారంటీల పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వార్డులలో ప్రచారం చేయడానికి వచ్చినప్పుడు సమస్యలపై నిలదీయాలని సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# సంచలనం సృష్టించిన అభిషేక్ శర్మ

భారత స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ కొత్త ఏడాదిలో తొలి మ్యాచ్‌తోనే చరిత్ర సృష్టించాడు. బుధవారం నాగ్‌పుర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన టీ20లో అభిషేక్ తుపాన్ ఇన్నింగ్స్‌తో సంచలనం సృష్టించాడు. 35 బంతుల్లోనే 84 పరుగులు చేసి రఫ్ఫాడించిన అభిషేక్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ దక్కింది. ఈ ఇన్నింగ్స్‌లో ఎనిమిది సిక్స్‌లు బాదాడు. కివీస్‌పై ఒక టీ20 మ్యాచ్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన ఆసియా బ్యాటర్‌గా అరుదైన ఘనత సాధించాడు. దీంతోపాటు అభిషేక్ ఓ ప్రపంచ రికార్డును సైతం అందుకున్నాడు.ఈ మ్యాచ్‌లో అభిషేక్ తాను ఎదుర్కొన్న తొలి బంతి నుంచే దూకుడుగా ఆడాడు. దీంతో అతడు 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్నాడు. ఈ క్రమంలో అభిషేక్ తన ఖాతాలో వరల్డ్ రికార్డ్ వేసుకున్నాడు. తాజా ఇన్నింగ్స్‌తో అతడు టీ20ల్లో 5 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ మైలురాయిని అభిషేక్ కేవలం 2,898 బంతుల్లోనే అందుకున్నాడు. దీంతో టీ20ల్లో అత్యంత వేగంగా (బంతుల పరంగా) 5 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ క్రమంలో వెస్టిండీస్ మాజీ క్రికెటర్ ఆండ్రీ రస్సెల్ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. ఇదివరకు ఈ రికార్డ్ రస్సెల్ పేరిట ఉండేది. అతడు 2,942 బంతుల్లో 5,000 పరుగులు చేశాడు. ఇప్పుడు అభిషేక్ ఈ లిస్ట్‌లో టాప్‌లో ఉన్నాడు. అలా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, క్రిస్ గేల్ వంటి ఆటగాళ్లు కూడా సాధించలేని ఘనతను అభిషేక్ అతి తక్కువ రోజుల్లేనే అందుకున్నాడు. అభిషేక్ ఈ మ్యాచ్‌లో కేవలం 22 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. దీంతో న్యూజిలాండ్‌పై అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన భారత బ్యాటర్‌గానూ అభిషేక్ రికార్డు కొట్టాడు. అలాగే 25 లేదా అంతకంటే తక్కువ బంతుల్లో ఎక్కువ హాఫ్ సెంచరీలు నమోదు చేసిన క్రికెటర్‌గా అభిషేక్ టాప్‌లో నిలిచాడు. అతడు ఎనిమిది సార్లు ఈ ఫీట్ సాధించాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్, ఫిల్ సాల్ట్, ఇవాన్ లూయిస్‌ను అధిగమించాడు. ఈ ముగ్గురు



ఏడేసిసార్లు ఆ ఘనత సాధించారు.కాగా, అభిషేక్ శర్మ 2024లో టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటిదాకా 34 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 37.47 యావరేజ్, 190.93 స్ట్రైక్ రేట్‌తో 1199 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే అంతర్జాతీయ క్రికెట్‌లో 112 ఫోర్లు, 81 సిక్స్‌లు బాదాడు. ఇక ఐసీసీ టీ20 ర్యాకింగ్స్‌లోనూ అభిషేక్ నెం.1 స్థానంలో కొనసాగుతున్నాడు.

# చరిత్ర సృష్టించిన సింధు

భారత స్టార్ షట్లర్ పీవీ సింధు అరుదైన రికార్డు సృష్టించింది. అంతర్జాతీయ కెరీర్‌లో మొత్తం 500 మ్యాచ్‌ల్లో విజయాలు సాధించింది. ఇండోనేషియా మాస్టర్స్ 2026లో భాగంగా డెన్మార్క్ క్రీడాకారిణి లైన్ హోజ్‌మార్క్‌ను వరుస సెట్లలో ఓడించి ఈ ఘనతను సొంతం చేసుకుంది. బ్యాడ్మింటన్ చరిత్రలో మహిళల సింగిల్స్‌లో ఇప్పటి వరకు ఈ రికార్డును ఐదుగురు మాత్రమే అందుకున్నారు. ఇప్పుడు ఆరో ప్లేయర్‌గా సింధు నిలిచింది. భారత్ తరఫున ఈ ఘనత నెలకొల్పింది సింధునే. కాగా, ఇండోనేషియా మాస్టర్స్‌లో తాజాగా జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో లైన్ హోజ్‌మార్క్‌ను ఎదుర్కొన్న సింధు 21-19, 21-18 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది. గేమ్‌లో తొలి నుంచీ ఆధిపత్యం ప్రదర్శించిన సింధు, ప్రత్యర్థిని రెండు సెట్లలో చిత్తు చేసింది. దీంతో 43 నిమిషాల్లో ఆట ముగిసింది. కాగా, లైన్ హోజ్‌మార్క్‌ను సింధు ఇప్పటిదాకా ఆరుసార్లు ఢీ కొట్టగా, అందులో అత్యధికంగా ఐదుసార్లు ఆమెపై నెగ్గడం విశేషం. తాజా విజయంతో సింధు క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. క్వార్టర్స్‌లో చైనా టాప్ సీడ్, వరల్డ్ నెం.4 చెన్ యూఫీతో సింధు తలపడనుంది. ఇప్పటిదాకా సింధు- యూఫీ ఓవరాల్‌గా 13సార్లు ఢీ కొట్టారు. ఈ ముఖాముఖి పోరులో 7-6 తో చైనా యూఫీ స్వల్ప ఆధిక్యంలో కొనసాగుతోంది. చివరిసారిగా ఈ చైనా క్రీడాకారిణిపై సింధు 2019లో విజయం సాధించింది. ఇప్పుడు మరోసారి నెగ్గి రికార్డు సమం చేయాలని సింధు భావిస్తోంది. ఈ కొత్త ఏడాదిలో క్వార్టర్ ఫైనల్స్ ఆడడం సింధుకు ఇది రెండోసారి. రీసెంట్‌గా మలేసియా ఓపెన్‌లో సింధు తృటిలో ఫైనల్ మిస్సైంది. ఈ టోర్నీలో క్వార్టర్స్‌లో యమగుచిపై నెగ్గిన సింధు సెమీస్‌కు దూసుకెళ్లింది. కానీ, సెమీస్‌లో వాంగ్ (చైనా)ను ఢీ కొట్టిన ఆమె 16-21, 15-21 తేడాతో ఓడి ఫైనల్ చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇక రెండు వారాల్లోనే మరోసారి క్వార్టర్స్‌కు చేరుకుంది. ఈసారి కూడా అత్యుత్తమ ప్రదర్శనతో సెమీస్




చేరాలని సింధు భావిస్తోంది. 2009లో సింధు బ్యాడ్మింటన్‌లో అరంగేట్రం చేసింది. తన సుదీర్ఘ కెరీర్‌లో ఆమె ఎన్నో ఘనతలు సాధించింది. ఇప్పటిదాకా కెరీర్‌లో 732 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 500 మ్యాచ్‌ల్లో నెగ్గింది. ఇందులో 456 విజయాలు దీడబ్ల్యూఎఫ్ టూర్‌లో సాధించినవే. 2013లో బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్స్‌షిప్స్‌లో బ్రాంజ్ మెడల్ నెగ్గింది. ఈ ఛాంపియన్‌షిప్స్‌లో బ్రాంజ్ నెగ్గిన భారత తొలి షట్లర్‌గా రికార్డు కొట్టింది. అలాగే 2016 రియో ఒలింపిక్స్‌లో ఫైనల్ చేరింది. అయితే ఫైనల్‌లో రన్నరప్‌గా నిలిచి సిల్వర్ పట్టేసింది. దీంతో భారత్ నుంచి ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ ఈవెంట్‌లో ఫైనల్ చేరిన తొలి అథ్లెట్‌గా రికార్డు సృష్టించింది.

# జట్టును ఎంపిక చేసే ప్రక్రియ అత్యంత క్లిష్టమైనది

**● కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది ● కెప్టెన్‌కు ఇది అత్యంత అత్యంత క్లిష్టమైన అంశం ● జట్టు ఎంపికలో అందరినీ సంతృప్తి పర్చలేము**

**● ఆటగాడికి ఎందుకు ఆడించట్లేదో చెప్పాలి: రోహిత్ శర్మ**

రోహిత్ శర్మ జట్టు ఎంపిక విషయంపై కీలక కామెంట్స్ చేశాడు. జట్టు ఎంపికలో కఠిన నిర్ణయాలు తీసుకోవడం చాలా కష్టమైన విషయమని అన్నాడు. అయితే ఒక ఆటగాడిని మ్యాచ్‌లో ఆడించకుండా, ఎందుకు పక్కన పెట్టామో అతడికి వివరించాల్సిన అవసరం ఉందని రోహిత్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. వచ్చే నెలలో భారత్- శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌నకు రోహిత్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో పలు విషయాలు షేర్ చేసుకున్నాడు. 'జట్టును ఎంపిక చేసే ప్రక్రియ అత్యంత క్లిష్టమైనది. ఈ క్రమంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా కెప్టెన్‌కు ఇది అత్యంత అత్యంత క్లిష్టమైన అంశం. జట్టు ఎంపికలో అందరినీ సంతృప్తి పర్చలేము. అయితే ఎందుకు పక్కన పెట్టామో మాత్రం ఆటగాడికి వివరంగా చెప్పడం అనేది




ముఖ్యం. 2022 ఆసియా కప్, టీ20వరల్డ్‌కప్ టోర్నీల్లో శ్రేయస్ అయ్యర్‌ను కాదని బౌలింగ్ చేయగలిగే దీపక్ హుడాను తీసుకున్నాం. టీమ్ బ్యాలెన్స్‌గా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నేను, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ స్వయంగా అయ్యర్‌కు తెలియజేశాం' 'ఇక 2023 వన్డే వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో పేసర్ మహ్మద్ సిరాజ్‌కు కూడా ఇదే మాదిరిగా వివరించి చెప్పాం. రానున్న టీ20 ప్రపంచ కప్‌లో టీమండియా సత్తా చాటుతుందనే నమ్మకం ఉంది. టీమ్‌లో 80 నుంచి 90 శాతం మంది ఆటగాళ్లు గత రెండేళ్లుగా కలిసే ఆడుతున్నారు. టీమ్ యావరేజ్ వయసు 25 ఏళ్లు ఉండటం కూడా కలిసొచ్చే అంశమే' అని రోహిత్ శర్మ తెలిపాడు. అలాగే రోహిత్ తన కెరీర్‌లో తొలిసారి టీ20 ప్రపంచకప్‌లో ఆడడం లేదు. 2007లో ప్రారంభమైన ఈ పొట్టి కప్ టోర్నీ ప్రతీ ఎడిషన్‌లో రోహిత్ ఆడాడు. అయితే టీ20 ఫార్మాట్‌రు రిటైర్మెంట్ ప్రకటించడంతో హిట్‌మ్యాన్ ఈసారి పొట్టికప్‌కు దూరమైయ్యాడు. దీంతో తొలిసారిగా ఈ టోర్నమెంట్‌ను ఇంటి నుంచి చూడబోతుండడం తనకు వింత అనుభవమని రోహిత్ అన్నాడు. 'నా కెరీర్‌లో ఇప్పటి వరకు జరిగిన ప్రతి టీ20 వరల్డ్‌కప్ ఎడిషన్‌లో నేను ఆడాను. కానీ, ఇప్పుుడు తొలిసారి ఇంటి నుంచి వరల్డ్‌కప్ మ్యాచ్‌లు చూడనుండటం వింతగా అనిపిస్తుంది. ఒకవేళ స్టేడియానికి వెళ్లి చూసినా కూడా, అది గతంలో మాదిరిగా ఉండదు. ఇదొక కొత్త అనుభూతిని ఇస్తుంది' అని రోహిత్ అన్నాడు. కాగా, వచ్చే నెల 07న భారత్- శ్రీలంక సంయుక్త వేదికలుగా టీ20 వరల్డ్‌కప్ ప్రారంభం కానుంది. ఇందులో భారత్ గ్రూప్ ాలో ఉంది. లీగ్ స్టేజ్‌లో నమీబియా, నెదర్లాండ్స్, యూఎస్ఏ, పాకిస్థాన్‌తో తలపడనుంది. ఇందులో మూడు మ్యాచ్‌లు భారత్‌లోనే జరగనున్నాయి. పాకిస్థాన్‌తో మాత్రం కొలంబో వేదికగా ఆడనుంది. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకు అరుదైన గౌరవం దక్కింది. అతడికి అజింక్య డీవై పాటిల్ యూనివర్సిటీ ప్రతిష్ఠాత్మక గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. శనివారం ఈ యూనివర్సిటీలో జరగబోయే 10వ స్నాతకోత్సవ కార్యక్రమంలో రోహిత్ ఈ పురస్కారం అందుకోనున్నాడు. క్రికెట్‌కు రోహిత్ చేసిన సేవకు, ఆదర్శ నాయకత్వానికి గాను డాక్టరేట్ అందజేయనున్నట్లు వర్సిటీ యాజమాన్యం తెలిపింది. దీంతో హిట్‌మ్యాన్ రోహిత్‌కు గౌరవం కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచిపోనుంది.

# అక్షర్ పటేల్ గాయంతో టీమ్ ఇండియా ఆందోళన!



అక్షర్ పటేల్ భారత్, న్యూజిలాండ్ మధ్య నాగ్‌పూర్‌లో బుధవారం జరిగిన మొదటి ు20 మ్యాచ్‌లో గాయపడ్డాడు. వాస్తవానికి, బౌలింగ్ చేస్తున్నప్పుడు, అక్షర్ డారిల్ మిచెల్ కొట్టిన షాట్‌ను అందుకోవడానికి ప్రయత్నించగా, బంతి అతని ఎడమ చేతి చూపుడు వేలి పైభాగానికి తగిలింది. బంతి తగలగానే అతని వేలి నుంచి రక్తం వచ్చింది. బంతి తగిలే సమయానికి అక్షర్ ఓవర్లో మూడు బంతులు మాత్రమే వేశాడు. అక్షర్ ఎడమ చేతి వాటం బౌలర్ కావడంతో, అతను తన ఓవర్ పూర్తి చేయకుండానే మైదానం నుంచి వెళ్లిపోయాడు. అక్షర్ ఓవర్లోని మిగిలిన మూడు బంతులను అభిషేక్ శర్మ వేశాడు. అక్షర్ మైదానం నుంచి వెళ్ళిపోవడం పెద్ద ప్రశ్నలను లేవనెత్తుతోంది, ఇందులో 2026 ప్రపంచ కప్ నుంచి అతను వైదొలగడం కూడా ఒకటి. అక్షర్‌ను రాబోయే ు20 ప్రపంచ కప్ కోసం టీమ్ ఇండియా వైస్ కెప్టెన్‌గా నియమించారు. అతను టోర్నమెంట్ నుంచి వైదొలగడం గురించి మాట్లాడితే, అక్షర్ గాయంపై దీజజ× నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక అప్‌డేట్ రాలేదు. అంతేకాకుండా, భారత ఆల్ రౌండర్ గాయం ఎంత తీవ్రంగా ఉందో కూడా తెలియరాలేదు. నాగ్‌పూర్‌లో జరిగిన మొదటి ు20లో టీమ్ ఇండియా న్యూజిలాండ్‌ను ఓడించి సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. మ్యాచ్‌లో టీమ్ ఇండియా మొదట బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. ఇది ు20లలో న్యూజిలాండ్‌పై భారత్ సాధించిన అత్యధిక స్కోరు. ఈ సమయంలో, మెన్ ఇన్ బ్లూ కోసం అభిషేక్ శర్మ 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లతో 84 పరుగులు చేశాడు. అనంతరం ఛేజింగ్‌కు దిగిన కివీ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 190 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ సమయంలో, గ్లెన్ ఫిలిప్స్ జట్టు కోసం మంచి బ్యాటింగ్ చేస్తూ 40 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్‌లతో 78 పరుగులు చేశాడు. అయితే, ఫిలిప్స్ ఇన్నింగ్స్ జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. సిరీస్‌లో రెండో మ్యాచ్ జనవరి 23, ఆదివారం నాడు జరగనుంది.

# టీ20 ప్రపంచకప్‌లో స్కాట్లాండ్‌కు చాన్స్ !

2026 టీ20 ప్రపంచకప్ కోసం భారత్‌కు తమ జట్టును పంపేది లేదని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మరోసారి స్పష్టం చేసింది. డాకాలో గురువారం క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్, సీనియర్ ఆటగాళ్లు , బోర్డు సభ్యుల మధ్య జరిగిన కీలక సమావేశం తర్వాత ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. భారత్‌లో భద్రతా పరమైన ఆందోళనలు ఇంకా తొలగిపోలేదని, అందుకే తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ పట్టుబడుతోంది. ఈ నిర్ణయం పూర్తిగా తమ ప్రభుత్వానిదేనని ఆసిఫ్ నజ్రుల్ స్పష్టం చేశారు.బంగ్లాదేశ్ అభ్యర్థనను అంతర్జాతీయ క్రికెట్ మండలి తిరస్కరించింది. భారత్‌లో ఆటగాళ్లకు ఎలాంటి ముప్పు లేదని స్వతంత్ర భద్రతా సంస్థల నివేదికలు చెబుతున్నాయని ఐసీసీ పేర్కొంది. టోర్నీ ప్రారంభానికి కొద్ది రోజుల ముందు షెడ్యూల్ మార్చడం అసాధ్యమని, బంగ్లాదేశ్ తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి 24 గంటల సమయం ఇస్తున్నామని హెచ్చరించింది. ఒకవేళ బంగ్లా రాకపోతే, వారి స్థానంలో గ్రూప్-సి లో స్కాట్లాండ్ ను చేరుస్తామని ఐసీసీ బోర్డు ఇప్పటికే ఓటింగ్




ద్వారా నిర్ణయించింది.ఐసీసీ అల్టిమేటంపై బీసీబీ ప్రెసిడెంట్ అమీనుల్ ఇస్లాం ఘాటుగా స్పందించారు. ఒక అంతర్జాతీయ సంస్థ ఇలాంటి అల్టిమేటం ఇవ్వడం సరికాదు. మా దేశంలో 20 కోట్ల మంది క్రికెట్ అభిమానులు ఉన్నారు, మేము లేకపోతే ఐసీసీకే భారీ నష్టం అని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే శ్రీలంకను కో-హోస్ట్ అని పిలవడాన్ని ఆయన తప్పుబట్టారు, ఇది కేవలం హైబ్రిడ్ మోడల్ మాత్రమేనని అన్నారు. ఐసీసీ సమావేశంలో జరిగిన కొన్ని చర్చలు దిగ్భ్రాంతికి గురిచేశాయని, తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ ద్వేషంతో తీసుకుంటున్న ఈ నిర్ణయాలు బంగ్లాదేశ్ క్రికెట్ భవిష్య త్తును ప్రమాదంలో పడేసే అవకాశం ఉంది. ఒకవేళ ఈ ప్రపంచ కప్ నుంచి బంగ్లాదేశ్ వైదొలిగితే, భవిష్యత్తులో ఐసీసీ నుంచి వచ్చే నిధులు, ఇతర దేశాలతో ద్వైపాక్షిక సిరీస్‌లపై తీవ్ర ప్రభావం పడుతుంది. ముఖ్యంగా భారత్ వంటి బలమైన క్రికెట్ బోర్డుతో సంబంధాలు దెబ్బతినడం వల్ల బంగ్లాదేశ్ ఆర్థికంగా కూడా కుప్పకూలే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఐసీసీ తన డెడ్‌లైన్ తర్వాత ఏ రకమైన కఠిన చర్యలు తీసుకుంటుందో అన్నది ఇప్పుడు క్రీడా లోకంలో హాట్ టాపిక్‌గా మారింది.

శుక్రవారం, జనవరి 23, 2026

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక

12

# తాను ప్రేమలో ఉన్నట్టు ప్రకటించిన హీరోయిన్ ఫరియా అబ్దుల్లా



'జాతి రత్నాలు' సినిమాతో స్టార్‌డమ్ దక్కించుకున్న హైదరాబాదీ భామ ఫరియా అబ్దుల్లా ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. గ్లామర్‌కే పరిమితం కాకుండా నటన, డ్యాన్స్, ర్యాప్ సాంగ్స్‌తో మల్టీ టాలెంటెడ్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఫరియా.. తాజాగా తన వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫరియా, తాను ప్రస్తుతం ప్రేమలో ఉన్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఒక హిందూ అబ్బాయితో డేటింగ్ చేస్తున్నానని, ఇండస్ట్రీలో ఉంటూనే కెరీర్‌వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవడంలో తన ప్రియుడి మద్దతు ఎంతో కీలకమని వెల్లడించారు. ఫరియా మనసు దోచుకున్న ఆ వ్యక్తి సినీ పరిశ్రమకు చెందిన యంగ్ కొరియోగ్రాఫర్ కావడం విశేషం. ఇద్దరూ కలిసి పని చేస్తున్నామని, తనలోని డ్యాన్స్, మ్యూజిక్ టాలెంట్‌ను బయటకు తీసుకురావడంలో అతని పాత్ర చాలా ఉందని ఫరియా తెలిపారు. మతభేదాలపై వస్తున్న ప్రశ్నలకు కూడా ఆమె స్పష్టతనిచ్చారు. తాను ముస్లింను అయినప్పటికీ, హిందూ యువకుడితో ఉన్న ఈ బంధాన్ని కేవలం లవ్ అఫైర్‌గా చూడట్లేదని, ఇది ఒక బలమైన పార్ట్‌నర్‌షిప్ అని చెప్పారు. వరుస సినిమాలతో కెరీర్‌లో జోరు కొనసాగిస్తున్న ఫరియా.. తన ప్రేమ, వ్యక్తిగత జీవితంపై చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# నిర్మాతల ఆలోచన మారాలి



మహిళా ప్రాధాన్యమున్న చిత్రాలు వసూళ్లు సాధించలేవని పలువురు నిర్మాతలు భావిస్తున్నారని, ఈ విషయంలో వారి ఆలోచనా ధోరణి మారాలని నటి మాళవిక మోహనన్ అభిప్రాయపడ్డారు. గతేడాది విడుదలై సంచలనం సృష్టించిన చిన్న చిత్రాల్లో 'కొత్తలోక: చాప్టర్ 1' ఒకటి. తక్కువ వ్యయంతో రూపొందినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుని సూపర్ హిట్‌గా నిలిచింది. తాజాగా నటి మాళవిక మోహనన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మహిళా ప్రధాన చిత్రాలపై నిర్మాతల దృక్పథం గురించి మాట్లాడారు. మహిళా ప్రాధాన్యమున్న చిత్రాలకు వసూళు రావనే భావన చాలా మంది నిర్మాతల్లో ఉందని, అందుకే కథానాయికలు ప్రధాన పాత్రల్లో నటించే చిత్రాలను అధిక బడ్జెట్‌తో నిర్మించడానికి ముందుకు రారని ఆమె అన్నారు. మహిళా కథలకు పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపకపోవడం వల్లనే అలాంటి సినిమాలు అరుదుగా వస్తున్నాయని మాళవిక పేర్కొన్నారు. అయితే ఈ ఆలోచనకు 'కొత్తలోక: చాప్టర్ 1' గట్టి సమాధానం చెప్పిందని ఆమె అన్నారు. యువ నటి ప్రధాన పాత్రలో నటించినప్పటికీ, ఆ చిత్రం రికార్డులు సృష్టించిందని, బాక్సాఫీస్ వద్ద అద్భుత వసూళ్లు సాధించిందని తెలిపారు. కల్యాణి ప్రియదర్శన్ ఆ పాత్రకు న్యాయం చేస్తుందనే నమ్మకంతోనే దర్శక నిర్మాతలు ముందుకు వెళ్లారని, అందుకే ఇంత పెద్ద విజయం సాధ్యమైందని ఆమె అన్నారు. గతేడాది ఆగస్టులో విడుదలైన ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి మలయాళ చిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డును నెలకొల్పిన విషయం తెలిసిందే. కల్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగులోనూ మంచి ఆదరణ పొందింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీ వేదిక 'జియో హాట్‌స్టార్'లో ప్రసారం అవుతోంది.

# ఓటీటీకి వచ్చేసిన సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ 'శంబాల'!

ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటించిన సినిమా 'శంబాల'. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమా, టైటిల్ తోనే అందరిలో ఆసక్తిని రేకెత్తించింది. సూపర్ నేచురల్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన ఈ సినిమా, డిసెంబర్ 25వ తేదీన థియేటర్లకు వచ్చింది. 12 కోట్లతో నిర్మితమైన ఈ సినిమా, 20 కోట్లకి పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టింది. 14 కోట్లకి పైకి నెట్ ను వసూలు చేసింది. చాలా గ్యాప్ తరువాత ఆదిసాయికుమార్ సాధించిన హిట్ సినిమాగా ఇది నిలిచింది.

అలాంటి ఈ సినిమా ఓటీటీకి ఎప్పుడు వస్తుందా అని చాలా మంది వెయిట్ చేస్తున్నారు. థియేటర్స్ వైపు నుంచి కన్నా ఓటీటీ వైపు నుంచి ఈ సినిమాకి మంచి రెస్పాన్స్ వస్తుందనే అభిప్రాయాలు మొదటి నుంచి వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమా, ఈ రోజునే 'ఆహా' ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి వచ్చేసింది. ఆది సాయికుమార్ తో పాటు అర్చన అయ్యర్ .. శ్వాసిక .. మధునందన్ .. రవివర్మ .. రామరాజు .. సిజూ తదితరులు కీలకమైన పాత్రలను పోషించారు. కథ విషయానికి వస్తే .. 'శంబాల' అనే ఒక మారుమూల పల్లెలో ఒక 'ఉల్క' పడుతుంది. అప్పటి నుంచి ఆ ఊరిలో అనూహ్యమైన సంఘటనలు చోటుచేసుకుంటూ ఉంటాయి. ఆ ఉల్కను అందరూ కూడా 'బండభూతం' అని పిలుస్తుంటారు. అక్కడి మూఢనమ్మకాలను తరిమికొట్టడం కోసం విక్రమ్ వస్తాడు. ఆ ఊళ్లో అతనికి ఎలాంటి అనుభవాలు ఎదురవుతాయి? జరుగుతున్న సంఘటనలకు కారకులు ఎవరు? అనేది కథ.



# పవన్ కల్యాణ్ తో సినిమా చేయాలనే కోరిక :అనిల్




మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కిన 'మన శంకర వరప్రసాద్ గారు' ఘన విజయం సాధించిన తర్వాత దర్శకుడు అనిల్ రావిపూడి జోష్‌లో ఉన్నారు. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుని ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ నేపథ్యంలో మీడియాతో ముచ్చటించిన అనిల్... ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ సినిమా కోసం చిరంజీవి చేసిన ఫొటో షూట్ చూసి తానే స్టన్ అయ్యానని అనిల్ చెప్పారు. ఆ లుక్ సినిమా మొత్తం కొనసాగాలని భావించానని, చిరంజీవి కూడా అదే విధంగా సహకరించారని తెలిపారు. చిరంజీవిని ఈ లుక్‌లో చూసి ప్రేక్షకులు ఫిదా అయ్యారని అన్నారు. పవన్ కల్యాణ్ తో సినిమా చేయడంపై ఆయన స్పందిస్తూ... ఇప్పటి వరకు తాను పవన్ కల్యాణ్ ను కలవలేదని చెప్పారు. డిప్యూటీ సీఎంగా ఆయన ఎంతో బిజీగా ఉన్నారని... ఆయనకు ఎన్నో పనులు ఉంటాయని అన్నారు. ప్రస్తుతం ఆయన రెగ్యులర్ గా సినిమాలు చేయడం లేదని చెప్పారు. ఆయనతో సినిమా చేయాలనే ఉత్సాహం తనకు ఉందని... ఒకవేళ తమ కాంబినేషన్ కుదిరితే సంతోషమేనని చెప్పారు. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూద్దామని అన్నారు. తన తర్వాతి సినిమా కూడా 200 శాతం ఎంటర్‌టైనర్ అని అనిల్ స్పష్టం చేశారు. తాను ప్రయోగాలకంటే ప్రేక్షకులు కోరుకునే వినోదానికి, కొత్త కథలకే ప్రాధాన్యం ఇస్తానన్నారు. జూన్‌జులైలో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళు తుందని చెప్పారు. వచ్చే సంక్రాంతికి మరో సినిమా కూడా ప్లాన్‌లో ఉందని, ఆ తర్వాత పూర్తిగా భిన్నమైన జానర్‌లో సినిమా చేస్తానని వెల్లడించారు.

# పైలట్, ఏఐ నిపుణుడిగా మారేందుకు సిద్ధమైన నటుడు ప్రసన్న



విలక్షణ నటనతో తమిళ చిత్రసీమలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రసన్న (నటి స్నేహ భర్త), ఇప్పుడు తన చిరకాల కలలను నిజం చేసుకునే పనిలో పడ్డారు. నటనను కొనసాగిస్తూనే కమర్షియల్ పైలట్‌గా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నిపుణుడిగా మారేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కొత్త ప్రయాణానికి తనకు ప్రముఖ నటుడు అజిత్ కుమార్ స్ఫూర్తి అని ఆయన వెల్లడించారు. ఓ ఇంటర్వ్యూలో ప్రసన్న మాట్లాడుతూ, "ఈ ఏడాది నాకు చాలా ప్రత్యేకమైనది. ఎప్పటినుంచో నా బకెట్ లిస్ట్‌లో ఉన్న రెండు కోరికలను ఇప్పుడు బయటకు తీసి, వాటిని నిజం చేసుకుంటున్నాను" అని తెలిపారు. పాఠశాల రోజుల్లోనే పైలట్ కావాలని కలలు కన్నానని, అయితే నటనను కెరీర్‌గా ఎంచుకున్న తర్వాత ఆ కోరికను పక్కన పెట్టేశానని చెప్పారు. "వచ్చే ఏడాది ఇదే సమయానికి నేను ఫ్లైట్ స్కూల్ పాఠాలు పూర్తి చేసి, కమర్షియల్ పైలట్ లైసెన్స్ కూడా సాధిస్తానని నమ్ముతున్నాను" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ నిర్ణయానికి అజితే కారణమని ప్రసన్న స్పష్టం చేశారు. "'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలో అజిత్ సర్‌తో కలిసి పనిచేస్తున్నప్పుడు, మోటార్ రేసింగ్‌పై ఆయనకున్న అభిరుచి, పట్టుదల నన్ను ఎంతగానో కదిలించాయి. నటనలో బిజీగా ఉన్నప్పటికీ, మన అభిరుచికి కూడా సమయం కేటాయించవచ్చని ఆయన్ను చూసే తెలుసుకున్నాను. ఆ స్ఫూర్తితోనే నేను కూడా నా కలలను సాకారం చేసుకునేందుకు కృషి చేస్తున్నాను" అని వివరించారు. ఇక ఏఐ నిపుణుడిగా మారాలనే తన రెండవ లక్ష్యం గురించి మాట్లాడుతూ, కోవిడ్ సమయం నుంచి నటనకు మించి ఏదైనా నేర్చుకోవాలనే ఆసక్తి పెరిగిందన్నారు. "నా స్నేహితుడు సుకుమార్ నడుపుతున్న ఆన్‌లైన్ ఇన్‌స్టిట్యూట్‌లో గత నెలన్నరగా క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐలో శిక్షణ తీసుకుంటున్నాను. అమెజాన్‌కు చెందిన ఏడబ్ల్యూఎస్, ఆ తర్వాత అజూర్ సర్టిఫికేషన్ కూడా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నాను" అని ప్రసన్న తన భవిష్యత్ ప్రణాళికలను పంచుకున్నారు.

# రెహమాన్ వద్దకి పెద్ది ఫస్ట్ హాఫ్..!



రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబోలో రూపొందుతున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమా రూపొందుతోంది అనేందుకు సాక్ష్యంగా ఇప్పటికే విడుదలైన పాట, టీజర్ నిలిచాయి. రామ్ చరణ్ గత చిత్రం ఫలితం ఫ్యాన్స్‌ను తీవ్రంగా నిరాశ పరిచింది. అందుకే పెద్ది విషయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్నారు. అంతే కాకుండా పెద్ది సినిమా విడుదల విషయంలోనూ మేకర్స్ గట్టి పట్టుదలతో ఉన్నారు అనేది టాక్. సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చిందని తాజాగా సినిమా మొదటి సగం యొక్క ఎడిటింగ్ వర్షన్ సైతం పూర్తి చేసినట్లుగా తెలుస్తోంది. ఫస్ట్ హాఫ్ ఎడిటింగ్ పూర్తి చేసి సంతృప్తి చెందిన తర్వాతే దర్శకుడు బుచ్చిబాబు సెకండ్ హాఫ్ యొక్క ఎడిటింగ్ వర్క్ ను మొదలు పెట్టించాడని ఆయన సన్నిహితులు, యూనిట్ సభ్యులు చెబుతున్నారు. బుచ్చిబాబు గత చిత్రం ఉప్పెన భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. పైగా సుకుమార్ శిష్యుడు కావడంతో బుచ్చి బాబు మేకింగ్ పై మెగా ఫ్యాన్స్ చాలా నమ్మకంగా ఉన్నారు .అందుకు తగ్గట్లుగానే సినిమా ఉంటుంది అని మేకర్స్ బలంగా చెబుతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్న విషయం తెల్సిందే. బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాలను చాలా అందించిన రెహమాన్ సంగీతం కచ్చితంగా పెద్దికి సైతం ప్లస్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. అన్నట్లుగానే సినిమా నుంచి వచ్చిన చికిరి చికిరి సాంగ్ సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. ఈమధ్య కాలంలో ఆ స్థాయి విజయాన్ని, వ్యూస్ ను దక్కించుకున్న పాట మరేది లేదు అంటూ సోషల్ మీడియాలో అభిమానులు, అన్ని వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు.

సినిమా మొదటి సగం ఎడిటింగ్ సైతం పూర్తి చేసిన బుచ్చిబాబు ఇటీవలే ఆ భాగంను రెహమాన్ కి పంపించాడని, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ను రెహమాన్ ప్రారంభించబోతున్నాడు అంటూ యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది. రెహమాన్ కాస్త స్లోగా వర్క్ చేస్తాడని, ఆయన నుంచి బెస్ట్ ఔట్ పుట్ రాబట్టుకోవాలి అంటే కాస్త ఎక్కువ సమయం ఆయనకు ఇవ్వాలి అంటారు. అందుకే బుచ్చిబాబు మొదటి హాఫ్ ఎడిటింగ్ సైతం పూర్తి చేసి ముందే ఇవ్వడం వల్ల విడుదల సమయం వరకు రెహమాన్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అతి త్వరలోనే సెకండ్ హాఫ్ సైతం ఫైనల్ ఎడిట్ చేసి ఇస్తే రెహమాన్ దానికి సైతం తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి సినిమా షూటింగ్ కాస్త స్లో అయినప్పటికీ చివరి దశ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ విషయంలో మాత్రం రాజీ లేకుండా చాలా స్పీడ్‌గా నడుస్తున్నట్లుగా తాజా పరిస్థితులు చూస్తే అర్థం అవుతుంది.